## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:169 | ఆదివారం జనవరి 11, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రయాణికుల రద్దీ..

## హైదరాబాద్-విజయవాడ మధ్య 10 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్: సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా హైదరాబాద్-విజయవాడ మధ్య 10 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఛైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి.
ఈ నెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రత్యేక రైళ్లు



2లో

## విజయవాడ దుర్గగుడిలో పాలపై వివాదం.. విచారణకు ఆదేశించిన ఈవో



విజయవాడ: మరో వివాదంతో విజయవాడ దుర్గగుడి వార్తల్లో నిలిచింది. శ్రీచక్ర అర్చనలో వినియోగించేందుకు తెచ్చిన పాలపై దుమారం రేగింది. ఆవు పాలలో పురుగులు కనిపించడంతో అర్చకులు అర్చనను నిలిపేశారు. టెట్రాప్యాక్ పాలలో పురుగు అంశంపై విచారణకు ఈవో ఆదేశాలు జారీ చేశారు. నిజనిర్ధరణ చేసి నివేదిక సమర్పించాలని వైదిక కమిటీకి బాధ్యతలు అప్పగించారు. ఇవాళ సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలని ఈవో శీనా నాయక్ ఆదేశించారు.

## ఆ ఉద్యోగి సహజీవన భాగస్వామికీ పింఛను.. పరిశీలించాలని కేంద్రానికి కోర్టు ఆదేశం




విశ్రాంత ఉద్యోగి సహజీవన భాగస్వామికీ పింఛను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని దిల్లీ హైకోర్టు ఆదేశించింది. తన సహజీవన భాగస్వామిని, తమ పిల్లలను కూడా కుటుంబ పింఛనులో చేర్చాలంటూ దాఖలైన పిటిషన్ విచారణలో భాగంగా న్యాయస్థానం ఈ ఉత్తర్వులు ఇచ్చింది.

2లో

# నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజల

- తెలుగు ప్రజల ప్రయోజనం: నీటి విషయంలో రెండు రాష్ట్రాలు గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని, మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటేనే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయని సీఎం పేర్కొన్నారు.
- పట్టిసీమ విజయగాథ: రాయలసీమకు నీరందించడానికి పట్టిసీమ ఒక నిదర్శనమని, ఆ ప్రాజెక్టు వల్లే రాయలసీమలో ఉద్యానవన రంగం ఊహించని రీతిలో అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు.
- వైకాపాపై విమర్శలు: లి 2020లో నిలిచిపోయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై గత ప్రభుత్వం

2లో



# కులమతాలకు అతీతంగా ఆలోచించాలి:

## వైద్యులతో పవన్ ముఖాముఖి

- మానవతా దృక్పథం: వైద్యులు కేవలం వృత్తిగానే కాకుండా, మానవతా దృక్పథంతో సేవ చేయాలని కోరారు.
- కులమతాలకు అతీతంగా: విద్యావంతులు, ముఖ్యంగా వైద్యులు కులమతాలకు అతీతంగా ఆలోచించి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని సూచించారు.
- గిరిజన ప్రాంతాలకు సేవలు: వైద్యులు ఎంత బిజీగా ఉన్నా, నెలలో కనీసం ఒక రోజైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు.

2లో




## పోలవరం-నల్లమల సాగర్‌కు నిధులివ్వండి: కేంద్రానికి పయ్యావుల వినతి



2లో

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం: జనసేన



2లో

హైదరాబాద్: రాబోయే తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే ప్రారంభించినట్లు ఆ పార్టీ వెల్లడించింది.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై ఇబ్బందులు రాకుండా చూస్తున్నాం: కోమటిరెడ్డి



హైదరాబాద్: సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. దీంతో జాతీయ రహదారిపై ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. వంతెనల నిర్మాణం జరుగుతున్న చోట యంత్రాలు కూడా తొలగించినట్లు తెలిపారు. ఈ అంశంపై మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.
"నేషనల్ హైవేల డైరెక్టర్‌తో ఇప్పటికే మాట్లాడాను. టోల్‌ప్లాజాల వద్ద రద్దీ పెరిగితే టోల్ వసూలు లేకుండా పంపించాలని చెప్పాం.

# పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలి:

## కేంద్రాన్ని కోరిన భట్టి విక్రమార్క

- ఐఐఎం : హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేయాలని కోరారు.
- నవోదయ పాఠశాలలు: రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాల్లో కేంద్రీయ మరియు జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు.
- ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు: విద్య, వైద్య రంగాల కోసం వెచ్చించే నిధులను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని సూచించారు.

దిల్లీ: కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన దిల్లీలో ప్రీ బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని భట్టి విక్రమార్క కోరారు. దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే కేంద్ర లక్ష్యాన్ని భట్టి అభినందించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతంగా ఉందని.. 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని భట్టి తెలిపారు.

పేజి 2లో




## మహిళా ఐపీఎస్‌పై దుష్ప్రచారం దురదృష్టకరం:



2లో

## ఘట్‌కేసర్‌లో రణరంగం..

### పోలీసుల సమక్షంలోనే ఇనుపరాడ్లతో దాడులు



2లో

## బూరుగుపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా జనవరి 10:**



భీమారం మండలంలోని బూరుగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శనివారం రోజున సర్పంచ్ మడే మల్లేష్ ఆధ్వర్యంలో ప్రధాన వీధులలోని డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్త చెదరని గ్రామపంచాయతీ కార్మికులతో దగ్గరుండి తొలగింప చేశారు, సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సహకరించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని కోరారు

## భూక్య శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దర్శనాల రమేష్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 10:**



భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని లంబాడి తండాకు చెందిన భూక్య శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య శ్రీనివాస్ కుటుంబ పరిస్థితిని లంబాడి సంఘం కుల పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శనాల రమేష్ దృష్టికి తీసుకుపోవడంతో మానవత దృక్పథంతో మృతుని కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు, కార్యక్రమంలో దస్రు నాయక్, కట్ట నాగరాజు, భానోత్ శ్రీనివాస్, గోపి, అమర్ సింగ్, శంకర్ నాయక్ పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి పట్టణం లో రావి భద్ర రెడ్డి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మ చెక్కులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా మా గ్రామానికి చెందిన
కళ్లెం ప్రవళిక వైఫ్ ఆఫ్ కళ్లెం శీను గారికి చెక్కు అందజేయడం జరిగింది.
పబ్బాల శ్రీలత వైఫ్ ఆఫ్ పబ్బాల చంద్రయ్య గారికి చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కోట మహేందర్ మండల నాయకులు బబ్బురి పోశెట్టి గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి సుమన్ యాదవ్ గార్లు పాల్గొనడం జరిగింది.

## యువత క్రీడల్లో రాణించాలి

**జనసముద్రం న్యూస్ జనవరి 10: డిండి :-**



యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని దేవరకొండ డిఎస్పి శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని దాక్య తండా గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత మద్యానికి, డ్రగ్స్ కు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ చదువు, క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాలకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, డాక్యతండ సర్పంచ్ వడత్యా శీను, ఉప సర్పంచ్ లక్ష్మ రామ్, వివిధ గ్రామాల సర్పంచులు శంకర్, కిషన్, రమేష్, వార్డు మెంబర్లు శివ, హనుమంతు, శ్రీను, ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీ 100 పడకల హాస్పిటల్ ఓపెనింగ్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 10**



ఈనెల 16న మధిరలో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రి ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఏర్పాట్లు చూడాలని అధికారులను ఆదేశించార ఈ విషయాన్ని కోరంపల్లి చంటి మధిర మండల అధ్యక్షుడు మరియు మదిర మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజలకు తెలియజేశారు

## ఆ ఉద్యోగి సహజీవన భాగస్వామికీ పింఛను.. పరిశీలించాలని కేంద్రానికి కోర్టు ఆదేశం

మొదటి పేజీ తరువాయి

పిటిషనర్ 40 ఏళ్లుగా ఒక మహిళతో సహజీవనం చేస్తున్నారు. వారికి సంతానం కూడా కలిగింది. ఈ బంధం ప్రారంభం కావడానికి ముందే అతడు తన భార్య నుంచి విడిగా ఉంటున్నారు. కానీ వారు చట్టబద్ధంగా విడాకులు మాత్రం తీసుకోలేదు. తన భార్య, కుమార్తెను నిర్లక్ష్యం చేస్తూ మరో మహిళతో కలిసి ఉన్నారంటూ 1990లో పిటిషనర్ శాఖాపరమైన దర్యాప్తును ఎదుర్కొన్నారు. దాంతో అతడికి నాలుగేళ్లపాటు జీతంలో కోతపడింది. తర్వాత మరోసారి 2011లో ఇలాంటి క్రమశిక్షణాచర్యలే ఎదురయ్యాయి. తన భాగస్వామి, పిల్లల కోసం దౌత్యపరమైన పాస్‌పోర్టుల విషయంలో తప్పుడు వివరాలు ఇచ్చారని ఉన్నతాధికారులు నివేదికలో వెల్లడించారు. దాంతో నెలవారీ పెన్షన్‌లో 50 శాతం, గ్రాట్యుటీ ప్రయోజనాల్లో కోతపడింది.
కుక్కలకు ఆహారం పెట్టేవారిపై దాడులు శాంతిభద్రతల సమస్యే
పిటిషనర్, ప్రభుత్వ వాదనలను పరిశీలించిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. తన భార్య తనతో కలిసి ఉండటం లేదనే విషయాన్ని, మరో మహిళతో సహజీవన బంధాన్ని అతడు దాచిపెట్టినట్టుగా వెల్లడికాలేదని పేర్కొంది. "రికార్డులు స్పష్టంగా ఉన్నాయి. పెన్షన్‌లో కోత పెట్టడంలో ఎలాంటి చట్టబద్ధత కనిపించడం లేదు. తన డిపార్ట్‌మెంట్‌ను మోసం చేయడం ద్వారా పాస్‌పోర్టులను పొందాలనే దురుద్దేశం అతడిలో కనిపించడం లేదు" అని కోర్టు పేర్కొంది. అలాగే పిటిషనర్ తన భాగస్వామి, పిల్లలను కుటుంబ పింఛనులో చేర్చాలంటూ చేసిన అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రానికి ఉత్తర్వులు జారీచేసింది

## నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజల

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.

## పోలవరం-నల్లమల సాగర్‌కు నిధులివ్వండి: కేంద్రానికి పయ్యావుల వినతి

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బడ్జెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. "విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం చేయండి. రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి, పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలి. 2026 ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు. దీనిలో భాగంగా.. రాయలసీమ హర్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హర్టి కల్చర్ కేంద్రంగా మారుతుంది. గతేడాది కేంద్రం అందించిన రూ.15 వేల కోట్లతో అమరావతి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. కేంద్ర నిధులకు తోడు.. హడ్కో, నాఫెడ్ ఏజెన్సీల నుంచి లభించే నిధులు రెండో దశలో కూడా అందేందుకు తోడ్పాటు అందించాలి. పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ.40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ.58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలి" అని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం: జనసేన

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నప్పటికీ సాధ్యమైనన్ని స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలో సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొంది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీర మహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని జనసేన పార్టీ పిలుపు నిచ్చింది.

# ప్రయాణికుల రద్దీ..

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక రైళ్లు
ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు.
రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు

# కులమతాలకు అతీతంగా ఆలోచించాలి:

మొదటి పేజీ తరువాయి

కాకినాడ: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తున్నారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు.
బ్రిడ్జిని పరిశీలించిన పవన్
కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

# మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం దురదృష్టకరం:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఖండించారు. ఓ మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కుటుంబాలను ఇబ్బంది పెట్టేలా రాతలు రాయొద్దని మంత్రి హితవు పలికారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. 'నా జిల్లాలోనే కాదు.. చాలా జిల్లాల్లో కలెక్టర్ల బదిలీ జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలియకుండానే ఈ ప్రక్రియ జరుగుతుంది. అధికారుల మీద అభాండాలు వేయడం సరికాదు. రేటింగ్‌లు, వ్యూస్ కోసం అవాస్తవాలు రాయడం సరికాదు. ఛానళ్ల మధ్య పోటీ కోసం మహిళా అధికారులను ఇబ్బంది పెట్టొద్దు. మంత్రులపైనే కాదు.. సీఎంపైనా దుష్ప్రచారం చేస్తున్నారు' అని కోమటిరెడ్డి అన్నారు.

# ఘట్‌కేసర్‌లో రణరంగం..

మొదటి పేజీ తరువాయి

ఘట్ కేసర్: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ రెవెన్యూ పరిధిలో ఏకశిలా వెంచర్‌లో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల సమక్షంలోనే ఇరువర్గాల పరస్పర దాడులతో ఆ ప్రాంతం రణరంగంలా మారింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గత కొన్నాళ్లుగా ఏకశిలా ప్లాట్ల యజమానులు, ఏకశిల భూములను కొనుగోలు చేసిన స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ మధ్య గొడవలు జరుగుతున్నాయి. ప్లాట్ యజమానులను అక్కడికి వెళ్లనీయకుండా.. ఏకశిలా వెంచర్ చుట్టూ వెంకటేష్ అనుచరుల పహారా ఉండేది. ప్లాట్ల యాజమానులను భయభ్రాంతులకు గురిచేసి, దౌర్జన్యానికి దిగడంతో వెంకటేష్ అనుచరులపై పోచారం పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదయ్యాయి. కొంతకాలం పోచారం పోలీసులు ఏకశిలా వెంచర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పికెటింగ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏకశిలా వెంచర్‌లో సర్వే కోసం వచ్చిన అధికారులను ప్లాట్ల యజమానులు అడ్డుకుని, ఆందోళనకు దిగారు. శనివారం ఏకశిలా ప్లాట్ల యజమానులు కొందరు అక్కడికి వెళ్లగా.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనుచరులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి అదుపు చేసేందుకు వచ్చిన పోచారం పోలీసుల ఎదుటే ఇనుప రాడ్లతో దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాలు పోచారం, మేడిపల్లి పీఎస్‌లలో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి.

## వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి

**జనసముద్రం న్యూస్ జనవరి 10 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య**



ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలిరాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారుప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అండగా ఉంటూ సంక్షమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు రానున్న ఎన్నికల్లో ఏకాభిప్రాయంతో సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని చెప్పారు28 వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి అవకాశం ఇవ్వాలని ప్రజలను ప్రతి ఒక్కరు కోరాలని తెలిపారు.

# తీదేడు గ్రామంలో రాశిక నర్సింహా మృతికి నివాళులు

**చింతపల్లి జనవరి 10 (జనసముద్రంన్యూస్)**

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన రాశిక నర్సింహా మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి శనివారం నర్సింహా స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నర్సింహా కుటుంబానికి గ్రామ పంచాయతీ తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇడబోయిన



వెంకటయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ధరణిపతి రమణారావు, తీదేడు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సోనగంటి గోవర్ధనాచారి, వార్డు సభ్యులు మాదగోని కృష్ణ, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, మర్ల యాదయ్య పాల్గొన్నారు. మిత్రపక్షల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నర్సింహా మృతికి సంతాపం తెలిపారు

# దామెరలో సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్ పద్మా చేరాలు



**ఎల్కతుర్తి జనవరి 10 (జనసముద్రం)**
ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో జనవరి 28వ తేదీ బుధవారం రోజున దామెరలో జరగనున్న సమ్మక్క జాతర ఏర్పాట్లను సర్పంచ్ పద్మా చేరాలు పరిశీలించారు. సమ్మక్క జాతరను ఘనంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా జాతర జరిగే స్థలాన్ని సందర్శించి పరిశీలించడంతో పాటు, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా స్థలాన్ని చదును చేయించారు.

ఈ సందర్భంగా జాతర చైర్మన్ పద్మా చేరాలు మాట్లాడుతూ, ఎల్కతుర్తి మండలంలోని ఇందిరానగర్, చింతలపల్లి, గోపాల్పూర్, ఎల్కతుర్తి, బాబుపేట, సూరారం గ్రామాలతో పాటు ధర్మసాగర్ మండలంలోని దేవన్నపేట, ముప్పారం, మడిపల్లి, సోమదేవరపల్లి గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ సమ్మక్క జాతరకు హాజరవుతారని తెలిపారు.

గత 25 సంవత్సరాలుగా దామెర గ్రామంలో సమ్మక్క జాతరను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనంతో పుణ్యం పొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపడుతున్నామని, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# సంక్రాంతి సెలవులకు ఊర్లు వెళితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

**జనసముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట**



సంక్రాంతి పండుగ సెలవులకు వెళితే ఇళ్లకు తాళాలు వేసేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై. టి యాయతి రాజు అన్నారు. ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ ఒక ప్రకటనలో సూచించారు.పండుగ వేళ దొంగతనాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సెలవులు నిమిత్తం బంధువులు ఇండ్లకు వెళ్తే తమ ఇంటికి వద్ద విలువైన బంగారు అభరణాలు నగదు ఉంచవద్దన్నారు వాటిని తమ వెంట తీసుకెళ్లడం మే సురక్షతమని ఆయన చెప్పారు. తాళం వేసి వెళ్లేవారు తమకు సమాచారం ఇస్తే ప్రత్యక్షంగ రాత్రి వేళలో గస్తీ పెంచి నిగా ఉంచుతామని వివరించారు. పండగ ముసుగులో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే సహించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు.ఎక్కడైనా కోడిపందాలు సావరాలు లేదా జుద క్రీడాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పండుగలకు ఊరేళ్తున్నారా..! ఈ జాగ్రత్తలు పాటించండి.!!

- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 10**



మహబూబాబాద్ జిల్లా
సంక్రాంతి పండుగ సందర్భంగా అనేక మంది తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ సమయంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు కూడా పోలీసులకు సహకరించి భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి మహబూబాబాద్ జిల్లా పోలీసుల సూచనలు..జిల్లాలోని కాలనీలు, ఇళ్లు, షాపులు, అపార్టుమెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఇంట్లో లేని సమయంలో నమ్మకమైన ఇరుగు--పొరుగు వారిని ఇంటిని గమనించమని చెప్పాలి.విలువైన వస్తువులను ద్విచక్ర వాహనాల డిక్కీలు లేదా కార్లలో వదిలివేయరాదు.వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా మీతో పాటు తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గేటుకు తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగలు పడే అవకాశం ఎక్కువ ఉంది.ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైట్ వెలిగించి ఉంచడం మంచిది.ఇంటి ముందు చెత్త, పత్రికలు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూడాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.విలువైన వస్తువులు, ఆర్థిక విషయాలను ఇతరులతో పంచుకోవద్దు.వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ తప్పనిసరిగా వేయాలి.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవచ్చు.ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ లేదా నాణ్యమైన సెక్యూరిటీ లాక్ వాడాలి.సీసీ కెమెరాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలి, డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో ఉంచాలి.హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా మొబైల్ నుంచే ఇంటిని ప్రత్యక్షంగా చూడవచ్చు.దృఢమైన తలుపులు, నాణ్యమైన గ్రిల్స్‌తో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకోవాలి.కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.ప్రజలు పోలీస్ గస్తీకి సహకరించాలి, బీట్ కానిస్టేబుల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలి.అనుమానితుల కదలికలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి.ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.నమ్మకమైన వాచ్‌మెన్ / సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి.కాలనీవాళ్లు కమిటీలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకోవాలి.అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలి.సోషల్ మీడియాలో మీ ప్రయాణ వివరాలు షేర్ చేయకపోవడం మంచిది.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా, ఫోన్ నంబర్‌ను పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి.అనుమానాస్పద కదలికలపై డయల్ 100 లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి.

## కోతులనడుమ గ్రామంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం

### ఏడి వంశీకృష్ణ ఆధ్వర్యంలో



**ఎల్కతుర్తి జనవరి 10 (జనసముద్రం)**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామంలో ఏడి వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న లూజ్ లైన్ కనెక్షన్లను గుర్తించి వెంటనే సరిచేస్తామని, ప్రమాదకర స్థితిలో ఉన్న ఇనుప విద్యుత్ పోలులను తొలగించి భద్రతను కల్పిస్తామని తెలిపారు.గ్రామ ప్రజలకు ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుధాకర్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# టి పి సి సి కి ఘనంగా స్వాగతం పలికిన మహిళా నాయకురాలు.

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 10**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజన నాయకుడు మానకొండూరు శాసనసభ్యులు టీపీసీసీ ఎస్ సి సెల్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం రోజు కరీంనగర్ కు విచ్చేసిన సందర్భంగా
మానకొండూరు నియోజకవర్గం అలుగునూర్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలియజేసిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి.., కరీంనగర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్న రజిత రెడ్డి, హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, ధర్మారం గ్రామ సర్పంచ్ చింతిరెడ్డి పద్మ, శంకరపట్నం బ్లాక్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు సొల్లు సునీత, రాజేశ్వరి, స్వప్న, దేవేంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అల్టిట్యూడ్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

- బహుమతులు అందచేసిన కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు
- ఉపాధ్యాయులు పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు





**ఎల్కతుర్తి, జనవరి10 (జనసముద్రం)**
అల్టిట్యూడ్ పాఠశాలలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా పచ్చని తోరణాలు, రంగురంగుల అలంకరణలతో తెలుగుదనం పొలికపోయేలా పండుగ వాతావరణం నెలకొంది.విద్యార్థులు కొత్త బట్టలు ధరించి ఆటపాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించగా, విద్యార్థులు కైట్లు తెచ్చుకొని ఆనందంగా ఆటలాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలనే ఉద్దేశంతో సంక్రాంతి వేడుకలను నిర్వ హిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగ గొప్పతనం, ఎందుకు జరుపుకుంటారు, ఎలా జరుపుకుంటారు అనే విషయాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, సరిత, ప్రీ ఫైనల్ ఇంచార్జ్ లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఆశా బేగం, సురేష్, మమత, కవిత, గీత, శ్రావణి, స్వప్న, అనూష, శ్వేత, రమ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చర్లపల్లి (ఆర్) గ్రామ సర్పంచి , అడ్వకేట్ ఎట్టెపు కనకయ్యను ఘనంగా సన్మానించిన కరీంనగర్ బార్ అసోసియేషన్...

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 10**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చర్లపల్లి(ఆర్) గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన అడ్వకేట్ ఎట్టెపు కనకయ్య ను కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ సీనియర్,జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో రాణించి , న్యాయవాదుల కుటుంబం నుంచి కనకయ్య గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం చాలా సంతోషకరం గా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత మైన పదవులు చేపట్టాలని బార్ అసోసియేషన్ బాధ్యులు ఆకాంక్షించారు . గ్రామస్తులు కనకయ్యకు ఇచ్చిన సర్పంచ్ అవకాశాన్ని నిలబెట్టుకోని , ప్రజా సేవలో న్యాయవాదుల అవసరం ఉంటే తమ సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని పలువురు న్యాయవాదులు కనకయ్యకు చెప్పారు.. ఈ సందర్భంగా సర్పంచ్ , అడ్వకేట్ కనకయ్య మాట్లాడుతూ బార్ అసోసియేషన్ బాధ్యులు నాగరాజు , అరుణ్ కుమార్ , న్యాయవాదులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జనవరి10**





స్థానిక హుజురాబాద్ విద్యానగర్ లో గల శ్రీ వాగ్దేవి డిగ్రీ కాలేజీ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు .ఈ ఉత్సవాలో భాగంగా విద్యార్థులు కళాశాలను మామిడి తోరణాలతో, అరటి ఆకులతో అలంకరించి రంగు రంగుల సంక్రాంతి ముగ్గులు వేయడం జరిగింది. అలాగే కళాశాల ఆవరణంలో భోగి మంటలు వేసి నృత్యాలతో అలరించడం జరిగింది.

అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండగ ప్రాముఖ్యత, పండగ జరుపకునే విధానం గురించి వివరించారు. అలాగే కళాశాల అడ్వైసర్ పోరెడ్డి శంతన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరు మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, సమాజంలో ఉన్నత వ్యక్తులు గా ఉండాలని అలాగే తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలని కోరుకున్నారు.
అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు శంతన్ రెడ్డి చేతులపై బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో విద్యార్థి విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి,అధ్యాపకులు కొలిపాక రమేష్, భద్రయ్య, సంపత్, శ్రీనివాస్, వెంకటేష్, నవీన్, రమేష్, స్వప్న, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉక్కు పాదం మోపుతా





- తహశీల్దార్ డి.శ్రీనివాస్
- ధర్మారంలో ఎస్సారెస్పీ భూమిని ఆక్రమించి నిర్మించిన రైస్ మిల్ కూల్చివేత

**జన సముద్రం న్యూస్ : జనవరి 10 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
ధర్మారం మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ భూమిలో రైస్ మిల్ నిర్మించిన కట్టడాన్ని శనివారం ధర్మారం తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూల్చివేతలు మొదలుపెట్టారు. ధర్మారం మండల కేంద్రంలో పెద్దపల్లి హైవే అనుకుని ఉన్న ప్రభుత్వ సర్వేనెంబర్ 297 లో మండల కేంద్రానికి చెందిన వ్యాపారి దాదాపు 3గుంటల భూమిని ఆక్రమించి అందులో రైస్ మిల్ నిర్మించినట్లు తహశీల్దార్ తెలిపారు. 298 సర్వే నెంబర్లో పట్టా ఉండి సర్వే నెంబర్ 297లో ప్రభుత్వ భూమిని ఆక్రమించినందున కూల్చివేయడం జరిగిందని . ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడుతామని అన్నారు. స్థానిక ఎస్సై. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఎస్సారెస్పీ డీ.ఈ.కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దపల్లి ఏ.డి సర్వే నిర్వహించి ఆక్రమిత భూమిలో రైస్ మిల్ షెడ్ నిర్మించినట్లు తేలడంతో చర్యలు తీసుకున్నట్లు తాహశీల్దార్ డి.శ్రీనివాస్ తెలిపారు. ఈ కూల్చివేత లో ఆర్.ఐ.నవీన్ రావు, పంచాయతీ సెక్రటరీ కె.రవి పాల్గొన్నారు.

# ఘనంగా సొంత ఊరిలో మైనంపల్లి జన్మదిన వేడుకలు

**మేడ్చల్ మల్కాజిగిరి,**
**10 జనవరి (జనసముద్రం న్యూస్):**




మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శనివారం తన జన్మదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా తన స్వగ్రామమైన కొర్విపల్లిలో ఘనంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు మధ్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, తన కుమారుడు మైనంపల్లి రోహిత్ కోరిక మేరకు ఈసారి తొలిసారిగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. తన కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల ప్రేమాభిమానాలే తనకు నిజమైన బలం అని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు..

**•ఉత్తర్వులు జారీచేసిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 10

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్ష నటరాజన్ సూచనల మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాజేందర్ రావుకు నియోజకవర్గ ఇన్చార్జి నియమానికి సంబంధించి లేఖను అందించారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్ష నటరాజన్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు ఇతర కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు, నేతలతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాజేందర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు తనపై అతిపెద్ద బాధ్యతను అప్పగించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సైనికుడి వలె కష్టపడి పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రతి పల్లె పల్లెనా ప్రతి వార్డు వార్డునా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. కరీంనగర్లో డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర నాయకులు అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కరీంనగర్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేస్తామని రాజేందర్రావు ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ను అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో తో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది. రాజేందర్ రావ్ నియామకంతో కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు వెలిచాల అభిమానులు సన్నిహితులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్లో ఇక కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని రాబోయే రోజుల్లో రాజేందర్ రావు నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలో బ్రహ్మాండంగా పార్టీ ముందుకు సాగుతుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన

**ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 10



మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామ పంచాయతీలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ మరియు మహబూబాబాద్ డిసిసి డా"ఉమా మురళి నాయక్,పర్వతగిరి గ్రామ సర్పంచ్ చల్ల అనిత వెంకన్న .....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి పర్వతగిరి గ్రామ పంచాయతీలో గత 10 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదు అని రాజ కాలనీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని కానీ మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షమ పథకాలను అమల్లోకి వచ్చాయి అని ఎంతో మంది పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం లో లబ్ధి జరిగింది అని మన ప్రజా ప్రభుత్వంలో సర్పంచ్ల వ్యవస్థ ఏర్పడ్డాక మొట్టమొదటి సారిగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన నా స్వగ్రామంలో చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది అంతే కాకుండా పర్వతగిరి సర్పంచ్ చల్ల అనిత వెంకన్న గార్ల ఆధ్వర్యంలో మన పర్వతగిరి గ్రామాన్ని 3 సంవత్సరాల కాలంలో చేయడానికి పనులు లేకుండా అభివృద్ధి చేసి పర్వతగిరి గ్రామ రూపు రేఖలు మారుస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.....

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి,పర్వతగిరి గ్రామ సర్పంచ్ చల్ల అనిత వెంకన్న , ఉపసర్పంచ్ ...వర్డ్ మెంబర్లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ మండల యూత్ ప్రెసిడెంట్ రాంపెల్లి నవీన్ వీరితో పాటు జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు,గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలి

**•ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసే మోదీ చర్యలను వ్యతిరేకించండి**

**•డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య**

**•పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు**

జనవరి 10 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం ను రద్దు చేయడం సరికాదు అని నాయకులు మాట్లాడుతూ...ప్రఅబశ్రీశ్రీధాని మోదీ ప్రభుత్యం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి జి రాం జి 2025 పేరుతో 197 బిల్లును తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని, పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలని డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్వతంత్ర పోరాటంలో అహింసా మార్గంలో




పోరాటం చేసి సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ పాలనపై పోరాటం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించి విజి రాంజీ అనే కొత్త పేరు పెట్టడమే కాకుండా పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దెబ్బతీసే విధంగా చేస్తూ బిజెపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. యూపీఏ ప్రభుత్వంలో సోనియాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వలసలు పోకుండా, వారు నివసించే గ్రామంలోనే పని కల్పించే విధంగా పార్లమెంట్లో చట్టం చేసి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేసే విధంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొని వచ్చిందని ఆయన అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం కేంద్రం 60శాతం రాష్ట్రం 40శాతం నిధులు భరించాలనే మార్పులు చేయడం వల్ల ఈ పథకాన్ని రాష్ట్రాలకు భారంగా మారి రద్దు చేసే అవకాశం ఉందని అన్నారు. కార్పొరేటు సంస్థలకు మేలు చేసే విధంగా గ్రామీణ కూలీలు పట్టణాలకు వలస పోయే విధంగా కేంద్రం పథకంలో మార్పులు చేసిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పిసిసి ఆదేశాల మేరకు జనవరి 20 నుంచి మోడి ప్రభుత్వం యొక్క కుట్రలకు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లాలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పథకాన్ని తిరిగి తీసుకొని వచ్చేవరకు ఈ పోరాటాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ...... పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అంజలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, నల్గొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు,అక్కినపల్లి జానయ్య, సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ధారవత్ నాగు నాయక్, చిరివేళ్ళ శబరి, సాజిద్ నీడ్స్, రాపర్తి నాగరాజు, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మహిళలే కీలక పాత్ర వహించాలి...

**కాంగ్రెస్ పార్టీ లో మహిళా మణులు సత్తా చాటాలి..**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 10



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జి పాల్గొన్నారు... ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి అని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మహిళలు ఒక శక్తి మరి ప్రచారంలో పాల్గొనాలని ప్రతి గడప గడప కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షమ పథకాలను తీసుకెళ్లాలని అంతేకాకుండా గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి నీ వివరించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇస్తే వారి గెలుపు కోసం పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు....

అంతేకాకుండా మహబుబాబాద్ జిల్లాలో మహిళా కార్యకర్తలు సభ్యతలు పెద్దమొత్తంలో చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ వెంట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ వీరితో పాటు జిల్లాలోని అన్ని మండలాల మహిళా అధ్యక్షురాల్లు కార్యకర్తలు పాల్గొన్నారు...

# వన్నెతెస్తున్న గొల్లభామ చీరలు

**--జిల్లా కలెక్టర్ హైమావతి కితాబు**

జనసముద్రం న్యూస్ కోహెడ ,జనవరి 10:( కోహెడ ప్రసాదరావు)



సిద్దిపేట జిల్లాలో తయారైన గొల్లబామ చీరల వలన జిల్లాకు మంచి గుర్తింపు లభించిందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.

శనివారం సిద్దిపేట పట్టణంలోని తుమ్మ లక్మణ్ నేతృత్వం లో గల సొసైటి నందు గొల్ల బామ చీరలను జిల్లా కలెక్టర్ క్షత్రస్థాయిలో పరిశీలించారు.

వివిధ రంగులలో చీరలను చూసి మంత్ర ముగ్ధులయ్యారు. మహిళలు చూడగానే ఆకట్టుకునే విధంగా చీరలు ఉన్నాయని తెలిపారు. గొల్ల బామ చీరల చరిత్ర, నేసే విధానం, ఇతరత్ర వివరాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అంతర్జాతీయ ఖ్యాతి ఘటించిన గొల్ల బామ చీరలను జిల్లాకు ఒక బ్రాండ్ అని తెలిపారు. గొల్ల బామ చీరలను ప్రతి మహిళకు చేరేలా ప్రమోట్ చేసే బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. కలెక్టర్ వెంట ఏడి హ్యాండ్లూమ్స్ సాగర్ తదితరులు ఉన్నారు. అనంతరం అక్బర్ పేట-భూం పల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ నుండి సిబ్బంది వరకు రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# పది రోజులు స్పందన లేదు ప్రజల తరఫున రంగంలోకి బీజేపీ

చింతపల్లి జనవరి 10 (జనసముద్రంన్యూస్)

చింతపల్లి గ్రామంలోని 7వ వార్డులో దారి లేకుండా చెట్లు పూర్తిగా మూసుకుపోవడంతో ప్రజల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ప్రాంతంలోని చెట్లలో విషపూరితమైన పాములు, తేళ్లు సంచరిస్తుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై స్థానికులు భారతీయ జనతా పార్టీ నాయకులకు ఫిర్యాదు చేయగా, సమస్య తీవ్రతను గుర్తించిన బీజేపీ నాయకులు పంచాయతీ



కార్యదర్శికి సుమారు 10 రోజుల క్రితమే సమాచారం అందించారు. అదే విధంగా సోషల్ మీడియా ద్వారా కూడా సమస్యను తెలియజేశారు. అయితే పది రోజులు గడిచినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజల ఇబ్బందిని గమనించిన బీజేపీ కార్యకర్తలు



స్వయంగా ముందుకు వచ్చారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని బీజేపీ కార్యకర్తలు చెట్లను తొలగించి దారిని సరిచేశారు. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అంబేద్కర్ యువజన మాల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు రెడ్డిమల్ల..

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 10)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట అంబేద్కర్ యువజన మాలసంఘం అధ్యక్షులుగా రెడ్డి మల్ల సత్యనారాయణ ఎన్నుకోబడినారు. వైస్ ప్రెసిడెంట్ నీరటి శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ సుధమల్ల మైసయ్య , ఊడుగుల సురేందర్ క్యాషియర్ ఏర్పుల నారాయణ రైటర్ దశీడెం నవీన్ వర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎన్నుకోబడినటువంటి రెడ్డి మల్ల సత్యనారాయణను ఎన్నిక కాబడిన ఇతర సభ్యులను సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు






# సారాయి అమ్ముతున్న/ సారాయి తయారీకి నల్ల బెల్లం సరఫరా చేస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులకు జ్యుడీషియల్ రిమాండ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 10

మహబూబాబాద్ మండలంలోని కొరవి రైల్వేగేటు, అనంతారం రైల్వే గేటు మరియు కురవి మండలంలోని పిల్లిగుండ్ల తండ రైల్వే గేటు ప్రాంతాలలో మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ జి చిరంజీవి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ట్రైన్ ద్వారా బెల్లం రవాణా చేసి సారాయి తయారు చేస్తూ మరియు అట్టి సారాయి తయారీకి బెల్లం సరఫరా చేస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 80 కేజీల నల్ల బెల్లం, ఐదు లీటర్ల సారాయి మరియు వాటి రవాణాకు ఉపయోగించినటువంటి ఒక హొండా యాక్టివా




ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. తదుపరి వారిని మహబూబాబాద్ జడ్జి అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా జడ్జి వారికి (14) రోజుల రిమాండ్ విధించడం జరిగింది. జడ్జి ఆదేశాల ప్రకారం వారిని మహబూబాబాద్ జైలుకు తరలించడం జరిగింది.

**ముద్దాయిల వివరాలు :**

గుగులోతు నిజ్జు తండ్రి పేరు హరి గ్రామ జ్యోతిబస్ నగర్ కాలనీ మహబూబాబాద్.

గుగులోతు దేశు తండ్రి పేరు సేవ్య గ్రామం పెద్ద తండా గ్రామం, కురవి మండలం.

ఎవరైనా సారాయి తయారుచేసినా, అమ్మినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్, హెడ్ కానిస్టేబుల్ మధు మరియు కానిస్టేబుల్ శాలెం రాజు పాల్గొన్నారు.

# జనసముద్రం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై రమాదేవి

జనసముద్రం న్యూస్ జనవరి:10

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో జన సముద్రం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై రమాదేవి ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు అనధికారులకు ప్రజా ప్రతినిధులకు మధ్య వారధిగా పత్రిక మిత్రులు పనిచేయాలని నిజాన్ని నిర్భయంగా



బయట పెట్టాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో జనసముద్రం కాన్స్టెన్సీ ఇంచార్జ్ రిపోర్టర్ ఉబ్బనపల్లి ప్రసాద్ స్థానిక రిపోర్టర్లు కత్తి బాలకృష్ణ జక్కుల పాల్గుణ సిలివేరు నవీన్ పోలీస్ సిబ్బంది మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# చైనా మాంజా అమ్మితే జైలుకే: వ్యాపారులకు

•మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ కఠిన హెచ్చరిక

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 10

మహబూబాబాద్: పట్టణ పరిధిలో పట్టణ పరిధిలో సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని పర్యావరణానికి, ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతున్న నిషేధిత చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు మహబూబాబాద్ టౌన్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు దుకాణాలు, గోదాముల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.సంక్రాంతి అంటే పతంగుల పండుగ అయినప్పటికీ, చైనా మాంజా వాడకం వల్ల పక్షులు, జంతువులు మాత్రమే



కాకుండా మనుషుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతోందని టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు. చైనా మాంజా పర్యావరణానికి తీవ్ర హానికరమని, అందుకే తెలంగాణ ప్రభుత్వం దీన్ని సంపూర్ణంగా నిషేధించిందని ఆయన గుర్తుచేశారు.నిషేధం ఉన్నప్పటికీ కొందరు వ్యాపారులు దొంగచాటుగా చైనా మాంజాను విక్రయిస్తుండగా, ప్రజలు కూడా అవగాహన లేకుండా కొనుగోలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా, గోదాముల్లో నిల్వ చేసినా లేదా అక్రమ రవాణాకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

సంక్రాంతి పండుగను ఆసరాగా చేసుకుని ఇతర రాష్ట్రాల నుంచి రైళ్లు, బస్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా చైనా మాంజాను తరలిస్తున్నట్లు సమాచారం అందిందని, ఆ మార్గాలపై కూడా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.చైనా మాంజా విక్రయాలు లేదా నిల్వలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 లేదా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656933కి తెలియజేయాలని ప్రజలను కోరారు.

# నిర్ణీత సమయంలో మూడో(800) యూనిట్ పనులు పూర్తి చేయాలి,,

• సింగరేణి డైరెక్టర్ (ఈ & ఎం) ఎం. తిరుమలరావు,,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 10:

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను శనివారం రోజున సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు సందర్శించడం జరిగింది. ముందుగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి డైరెక్టర్ గారికి పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు..జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పర్యటనలో సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) శ్రీ ఎం తిరుమల రావు 1x 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనుల పర్యవేక్షించడం జరిగింది. దీనిలో భాగంగా 800 మెగావాట్ల ప్లాంట్ బాయిలర్, బిటిపి పనులకు సంబంధించిన పునాది పనులకు పరిశీలించడం జరిగింది. అలాగే 8కిలో మెగావాట్ల ప్లాంట్ లో భాగస్వాములైన ఏజెన్సీలు బీహెచ్ఈఎల్, కెపిసి మరియు పవర్మెక్ కంపెనీల అధికారులతో మాట్లాడడం జరిగింది. అనంతరం 800 మెగావాట్ల ప్లాంట్ ప్రస్తుత స్థితిగతులను 1x 800వీబ ప్లాంట్ కోఆర్డినేటర్ శ్రీ ఎం.వి. వేణుగోపాల్ , ప్లానింగ్ డయాగ్రమ్ ద్వారా ఎంతవరకు వచ్చాయో



వివరించడం జరిగింది. అనంతరం అక్కడ నిర్మించిన సైట్ ఆఫీస్, ఫస్ట్ ఎయిడ్, రక్షణ విభాగం మరియు వివిధ ఏజెన్సీల ఆఫీసులను సందర్శించారు.అనంతరం 2x600 మెగా వాట్ ప్లాంట్ కి సంబంధించిన కూలింగ్ టవర్స్ ని పరిశీలించడం జరిగింది. సకాలంలో వాటికి సంబంధించిన మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.తదనంతరం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న 1x 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని అధికారులను ప్రోత్సహించడం జరిగింది. అలాగే ప్లాంట్ ఆవరణలోని తాత్కాలిక స్కూలు భవనాన్ని పర్యవేక్షించడం జరిగింది. వచ్చే



మార్చి నాటికి తాత్కాలిక స్కూల్ భవనానికి సంబంధించిన అన్ని రకాల మరమ్మత్తులని పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఈడి శ్రీ సిహెచ్. చిరంజీవి , ఎస్ ఓ టు డైరెక్టర్ శేఖర్ బాబు , ఎస్టిపిపి జీఎం ఎం. నరసింహా రావు గారు, జిఎం (పిసిఎస్) అండ్ (ఓ ఎండ్ ఎం) ఎం. మదన్ మోహన్ గారు, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్ గారు, ఏజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, 1x 800వీబ ప్లాంట్ కోఆర్డినేటర్ శ్రీ ఎం.వి. వేణుగోపాల్ , డీజీఎం(ఓ అండ్ ఎం) శ్రీ శివప్రసాద్ , డీజీఎం (వాటర్ సిస్టమ్స్) శ్రీ జనగామ శ్రీనివాస్ , డీజీఎం (సివిల్) శ్రీ అజుల్లా ఖాన్ , డీజీఎం(ఈ ఎం) శ్రీ పంతులు , డీజీఎం (పర్సనల్) శ్రీ కిరణ్ బాబు , బీహెచ్ఈఎల్ , వివిధ ఏజెన్సీల అధికారులు పాల్గొనడం జరిగింది,

# శ్రీ చైతన్య పాఠశాలలో వేడుకగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 10

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య స్కూల్ బ్రాంచ్ వన్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు వేడుకగా జరిగాయని విద్యార్థులు పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు.

సంక్రాంతి ముందస్తు సంబరాలలో భాగంగా పల్లె ప్రతిబింబించేలా ఇల్లు వాకిలి ఎడ్ల బండి పక్షుల కోళ్ల నమూనాలను అందంగా పాఠశాల ప్రాంగణంలో తీర్చిదిద్దారు. విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు



పూజలు గావించి, పాలు పొంగించి,వాకిలిలో అందమైన రంగవల్లులు వేసి వాటిని గొబ్బెమ్మలు, నవధాన్యాలతో అలంకరించారు.అనంతరం భోగిమంటలు వేసి దాని చుట్టూ తిరుగుతూ సంక్రాంతి పాటలతో నృత్యం చేశారు విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు విద్యార్థులు గాలిపటాలు ఎగరవేసి ముందస్తు సంక్రాంతి పండుగను వేడుకగా జరుపుకున్నారు తల్లిదండ్రులు వారి పిల్లలతో పల్లె వాతావరణం ఉట్టిపడే ఇంటిముందు ఫోటోలు దిగారు.

తల్లిదండ్రులకు విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బందికి శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ లు ప్రత్యేకంగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మదార్, డీన్ నరేష్ ,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక ,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ షహనాజ్, పీఈటీ యాకయ్య, ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులను కలిసిన గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య

చింతపల్లి జనవరి 10 జనసముద్రంన్యూస్

మర్రిగూడ మండల కేంద్రంలో శనివారం చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని హేమలత వెంకటయ్య నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు మరియు మర్రిగూడ ఎస్.ఐ. మునగాల కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై పోలీస్ అధికారులతో చర్చించారు. గ్రామంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం చేయడం, ప్రజలకు పూర్తి స్థాయిలో



భద్రత కల్పించడం కోసం పోలీస్ శాఖ సహకారం ఎల్లప్పుడూ అవసరమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో గోడకొండ్ల గ్రామానికి చెందిన పలువురు గ్రామ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

•ప్రజలకు ఉపాధి,పంచాయతీలకు పాలన హక్కులు కల్పించాలి.మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 10,

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కాలరాస్తూ గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేసింది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంజిఎన్ఆర్ఈజిఏస్ స్థానంలో తీసుకొచ్చిన వికసిత్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ చట్టం ( వీబీజీ రామ్ జీ )



గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పేద ప్రజల పైన ప్రమాదకరమైన విధమైన మార్పులు ను పూర్తిగా తిప్పి కొట్టాలని అన్నారు.అంతే కాకుండా బీజేపీ కేంద్రంలో తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల పేద ప్రజలు ఉపాధిని కోల్పోతారని అంతేకాకుండా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుంది. మరియు దినసరి కూలీలకు కనీస వేతనాల కన్నా తక్కువ వేతనాలు చెల్లించి దోపిడీ చేస్తారని దీనివల్ల ముఖ్యంగా మహిళలు ఉపాధి అవకాశాలు కోల్పోతారని దళిత ఆదివాసి గిరిజనుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని రానున్న రోజుల్లో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగి గ్రామీణ జీవన ప్రమాణాలు కూలిపోతాయని అంతే కాకుండా గ్రామంలో నిర్ణించే ఆస్తులపైన ప్రజల హక్కులు కోల్పోతారని ప్రజల ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ఇప్పుడు పనులు గ్రామసభ నిర్ణయం పై కాకుండా ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని తాత చట్టంలో గ్రామసభలు పంచాయతీ పనులు వాటిక అయ్యే ఖర్చులను గ్రామ పరిధిలోనే నిర్ణయించేవి కానీ ఇకపై పనులు నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్ వెంట మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళి నాయక్, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు సాయి పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య ,పట్టణ నాయకులు ,ఖలీల్ , ఎడ్ల రమేష్ ,పద్మం ప్రవీణ్, దిలీప్, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద పడకల హాస్పిటల్ ను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 10,

ఈరోజు మధిర పట్టణంలో రెండో డివిజన్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో నూతనంగా నిర్మితమైన వంద పడకల హాస్పిటల్ త్వరలో ప్రారంభోత్సవం కలదు.. ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించటం ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు , మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, డివిజన్ కమిటీ అధ్యక్షుడు షేక్ బాజీ



బొల్లెద్దు రాజేంద్ర, సజ్జ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు మొదలవారు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో సమావేశమైన కేటీఆర్ & హరీష్ రావు.

జన సముద్రం న్యూస్ జనవరి 10 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నేతలతో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కె టి రామారావు, రాష్ట్ర బిఆర్ఎస్ నేత సిద్దిపేట శాసనసభ్యులు శ్రీహరీష్ రావు ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో అనుసరించాల్సిన విధానాల గురించి జిల్లా నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు. రవిచంద్ర మాజీ ఎంపీ శ్రీ నామా. నాగేశ్వరరావు మాజీ శాసనసభ్యులు శ్రీ తాటి. వెంకటేశ్వర్లు, శ్రీ మెచ్చా.నాగేశ్వరరావు జిల్లా



టిఆర్ఎస్ అధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్యే శ్రీ రేగా. కాంతారావు, భద్రాచలం డివిజన్ నేతలు శ్రీ మానె. రామకృష్ణ, శ్రీ రావులపల్లి. రాంప్రసాద్, జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి విద్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు







విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ జనవరి 10,

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మహర్షి విద్యాలయంలో విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించినారు. ఈ ముగ్గుల పోటీల్లో విద్యార్థులు రకరకాల భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలు సంబంధించిన ముగ్గులకు పలు రంగులు వేశారు. సంక్రాంతి ముగ్గులలో విద్యార్థుల నైపుణ్యత వెలికి తీశారు. ఈ కార్యక్రమంలో మహర్షి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే దివ్య క్షేత్రం భద్రాద్రిలో గోదావరి హారతి.

జన సముద్రం న్యూస్ జనవరి 10 బ్యూరో చీఫ్ బెంపల్లి టౌన్ భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ చొరవతో భద్రాచలం దివ్య క్షేత్రంలో ప్రతి వారం నిర్వహిస్తున్న పవిత్ర గోదావరి నదీ స్నాన ఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమంలో భాగంగా 11వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు 5 గంటల నుండి 6.30 గంటలవరకు పవిత్ర గోదావరి నదీహారతి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ మహత్కార్యంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని



రామానుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందాలని వారు కోరారు.

# డిండి ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్,ఉప సర్పంచ్ కు సన్మానం

జనసముద్రం న్యూస్ జనవరి 10: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ముస్లిం మైనారిటీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక షాదీఖానాలో నూతన సర్పంచ్ నల్లగంతుల రవి,ఉప సర్పంచ్ కౌసర్ రషీద్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ రవి మాట్లాడుతూ మైనార్టీలకు ఎల్లవేళలా తన



వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామపంచాయతీ అభివృద్ధికి మైనార్టీల సహాయ సహకారాలు,సలహాలతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేల ముస్లిం మైనారిటీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ యూత్ సభ్యులు పీర్ మహమ్మద్,నసీర్, జాంగిర్,మహమ్మద్ సద్దాం, తున్ను,గోరు,సిరాజ్,అబ్దుల్, జహీర్,సోహెల్,మహమ్మద్ ఖదీర్,మోయిన్,అఫ్సాన్,మోసిన్ బాబా,ఆశిఫ్,సోహెల్,హుస్సేని, ఇంతియాజ్,మహమ్మద్ ఆయూబ్ ఖాన్,ఉమర్,బాసిద్, షేక్ అక్బర్,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈతరానికి చేరువయ్యే కథ



ఈ సంక్రాంతికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథనాయకుడు రవితేజ. కిశోర్ తిరుమల తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి కథనాయికలు. సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు ఆషిక - డింపుల్.

**ఇంత వరకూ పోషించని బోల్డ్ పాత్ర**

"నేను గతంలోనే కిశోర్ తిరుమలతో ఓ సినిమా చేయాల్సింది. కానీ, కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ తర్వాత రవితేజతో సినిమా చేస్తున్నానని చెప్పి ఈ కథ వినిపించారు. దీంట్లో ఇద్దరు కథనాయికలున్నా రెండు పాత్రలకు చాలా ప్రాధాన్యముంది. కిశోర్ కథ చెప్పాక ఆ రెండింటిలో ఏ పాత్ర చేస్తారని అడిగారు. నేను ఇప్పటికే 'నా సామిరంగ'లో పల్లెటూరి అమ్మాయిగా సంప్రదాయ పాత్రలో కనిపించా. అందుకే ఈ సినిమాలో బోల్డ్‌గా కనిపించే రవితేజ ప్రియురాలు పాత్ర చేస్తానని చెప్పా. ఈ సినిమాలో రవితేజ పాత్ర అందరికీ రిలేట్ అయ్యేలా ఉంటుంది. ప్రతిఒక్కరి జీవితంలోనూ కొన్ని పొరపాట్లు ఉంటాయి. వాటిని తనెలా డీల్ చేశాడన్నది ఆసక్తికరంగా ఉంటుంది. ప్రస్తుతం వైవాహిక బంధాలు, రిలేషన్‌షిప్స్ ఎలా ఉన్నాయన్నది వినోదాత్మకంగా చూపించారు".

"ఈ చిత్రంలో నేను మానస శెట్టి అనే పాత్రలో కనిపిస్తా. స్పెయిన్‌లో ఉన్న ఓ పెద్ద స్పిరిట్ కంపెనీకి ఎండీ తను. స్ట్రాంగ్, బోల్డ్ గర్ల్‌గా ఉంటుంది. ఈతరం ఆధునిక అమ్మాయిల్ని ప్రతిబింబిస్తూ వాళ్లకు కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. నా కెరీర్‌లో ఇలాంటి కమర్షియల్ సినిమా.. ఇంత బోల్డ్ పాత్ర ఇప్పటి వరకు చేయలేదు. నాకు కొత్త ఇమేజ్‌ను అందిస్తుందని నమ్మకం ఉంది. అప్పటికే ఓ అమ్మాయితో వైవాహిక బంధంలో ఉన్న హీరో ప్రేమికుడిగా నా జీవితంలోకి ఎందుకొచ్చాడు? దాని వల్ల ముగ్గురి జీవితాల్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి అన్నది ఆసక్తికరం. సెట్లో రవితేజ ఎనర్జీని, కామెడీ టైమింగ్‌ను అందుకోవడం సవాల్‌గా అనిపించేది. అలాగే దీంట్లో నాకు సత్య పాత్రకు మధ్య అదిరిపోయే ఫన్నీ ట్రాక్ ఒకటుంది".

"నా సామిరంగ' తర్వాత చాలా కథలే విన్నా. కానీ, నా గత చిత్రాలకు పూర్తి భిన్నమైన పాత్రతో అలరించాలన్న ఉద్దేశంతో ఎదురు చూశా. ఇప్పుడు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ట్రైలర్‌లో నా పాత్ర చూసి ఆషికని ఇలా కూడా చూపించొచ్చా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం నేను చేసిన 'విశ్వంభర', 'సర్దార్ 2' చిత్రాలు త్వరలో రానున్నాయి. వాటిలోనూ నా పాత్రలు వేటికవే విభిన్నంగా ఉంటాయి".



**ఆషికా రంగనాథ్**

**నటిగా వైవిధ్యతకు ఆస్కారం**

"దర్శకుడు కిశోర్ నాకీ కథ చెప్పినప్పుడు రవితేజ దీంట్లో హీరోగా చేస్తున్నారని ఏమీ చెప్పలేదు. ఇద్దరు హీరోయిన్లు ఉన్న కథ అని చెప్పేసరికి నేను ఇది వరకే చాలా చేశానని చెప్పా. కానీ, ఆయన ముందు కథ వినమని చెప్పి.. రెండు పాత్రల్ని వివరించారు. అది విన్నాక కథలో రెండూ చాలా బలమైన పాత్రలని అర్థమైంది. దీంట్లో ఆషిక పోషించిన లాంటి పాత్రను నేను గతంలో చేసేశా. అందుకే బాలామణి అనే భార్య పాత్ర పోషించాలనుకుంటున్నాని చెప్పా. అదైతేనే నటిగా నాకు వైవిధ్యత చూపించే ఆస్కారం దొరుకుతుందనిపించింది. నేను నా మనసులో మాట చెప్పాకే.. దీంట్లో రవితేజ హీరోగా చేస్తున్నట్లు కిశోర్ బయట పెట్టారు. అది నాకు సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది. ఎందుకంటే 'ఖిలాడి' తర్వాత ఆయనతో నాకిది రెండో సినిమా కావడం ఆనందాన్నిచ్చింది. ఈ కథ ప్రధానంగా మా ఇద్దరి చుట్టూనే తిరుగుతుంది. ఆ తర్వాత మా జీవితాల్లోకి ఆషిక పాత్ర ప్రవేశిస్తుంది".

"ఓ సినిమాలో ఇద్దరమ్మాయిలు ఉన్నారంటే హీరోకి వాళ్లకు మధ్య ముక్కోణపు ప్రేమకథ సాగుతుంటుంది.. ఒకరినొకరు కొట్టేసుకుంటుంటారు అనుకుంటారు. కానీ, దీంట్లో మా పాత్రలేవీ అలా ఉండవు. ఈతరం ఆలోచనలకు తగ్గట్లుగానే ఉంటాయి. క్లైమాక్స్ చూస్తే కచ్చితంగా ఆ ముగ్గురు పాత్రల ప్రయాణంతో కన్విన్స్ అవుతారు. దీంట్లో ఓ సర్‌ప్రైజ్ అంశం కూడా ఉంది. అదేంటన్నది తెరపై చూసి అనుభూతి చెందాల్సిందే".



## 'జన నాయగన్'కు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులకు స్టే

'జననాయగన్' సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి జారీ చేసిన ఉత్తర్వులకు మధ్యంతర స్టే విధిస్తూ మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. 'జన నాయగన్'కు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని నిర్మాణ సంస్థ హైకోర్టులో కేసు వేసింది. దీనిని శుక్రవారం ఉదయం విచారించిన న్యాయమూర్తి జస్టిస్ ఆషా.. సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వాలని, సమీక్షకు పంపిన ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఒక సభ్యుడి ఫిర్యాదు ఆమోదించరని, ఇలాంటివి కొనసాగిస్తే భవిష్యత్తులో ప్రమాదకరమవుతుందని తెలిపారు. అనంతరం సింగిల్ జడ్జి ఉత్తర్వులకు వ్యతిరేకంగా సెన్సార్‌బోర్డు తరపున దాఖలు చేసిన అప్పీల్‌పై మధ్యాహ్నం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం విచారణ జరిపింది. తమకు తగిన గడువు ఇవ్వకుండా ఉత్తర్వులు జారీచేశారని, సింగిల్ జడ్జి ఉత్తర్వులను రద్దు చేయాలని సెన్సార్‌బోర్డు తరపున తెలిపారు. గడువు ఇవ్వకుండా 24 గంటల్లో సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీచేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సెన్సార్ సర్టిఫికెట్ లేకుండా సినిమా విడుదల చేయడం ఎలా కుదురుతుందని ప్రశ్నించారు. సూచించిన తేదీ నిర్ణయించి న్యాయస్థానంపై ఒత్తిడి తీసుకురావడం కుదరదన్నారు. విధానపరమైన సమస్యలు ఉన్నప్పుడు సర్టిఫికెట్ కోసం వేచి ఉండాలని తెలిపారు. రిలీజ్ తేదీ ప్రకటించినందున ఇష్టారీతిన వ్యవహరించడం కుదురుతుందా అని ప్రశ్నించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులకు మధ్యంతర స్టే విధించి విచారణ 21కి వాయిదా వేశారు.



## లైక్.. షేర్.. సర్వైవ్

"ప్రేమ కోసం లైక్ చేయండి.. ప్రాణాలతో బయటపడడానికి షేర్ చేయండి" అని అంటోంది బాలీవుడ్ యువ కథనాయిక శనయా కపూర్. నటుడు సంజయ్ కపూర్ కుమార్తెగా గతేడాది 'ఆంఖోన్ కి గుస్తాఖియాన్' చిత్రంతో వెండితెరకు పరిచయమైందీ భామ. ఆమె, ఆదర్శ్ గౌరవ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'తు యా మై'. బెజోయ్ నంబియార్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను 'లైక్.. షేర్.. సర్వైవ్' అనే వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. ఓ జంట అడవిలో చేసే సాహసాల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని టీజర్‌తో స్పష్టమవుతోంది. ప్రేమ, థ్రిల్ లాంటి అంశాలతో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రం ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 13న థియేటర్లలోకి రానుంది. ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## 9ఏళ్ల తర్వాత మళ్లీ 'గోల్‌మాల్'కి సిద్ధం

బాలీవుడ్ హిట్ కాంబినేషన్‌లో ముందు వరుసలో ఉంటారు దర్శకుడు రోహిత్ శెట్టి, కథనాయకుడు అజయ్ దేవగణ్. వీరిద్దరి కలయికలో వచ్చిన 'గోల్‌మాల్', 'సింగమ్' లాంటి ఫ్రాంచైజీలు ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడీ విజయవంతమైన కలయిక మరోసారి అలరించడానికి సన్నద్ధమవుతోంది. అజయ్ హీరోగా రోహిత్ శెట్టి దర్శకత్వంలో 'గోల్‌మాల్ 5' రాబోతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను ఫిబ్రవరిలో మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. "గోల్‌మాల్ అగైన్' విడుదలైన తొమ్మిదేళ్ల విరామం తర్వాత మళ్లీ నవ్వులు పంచబోతున్నారు అజయ్, రోహిత్. మునుపటి చిత్రాల కన్నా.. ఇప్పుడు రాబోయే సీక్వెల్ 'గోల్‌మాల్' ప్రపంచలోనే కొత్త ప్రయత్నం కాబోతుంది. ప్రస్తుతం రోహిత్.. జాన్ అబ్రహంతో కలిసి రాకేశ్ మరియా బయోపిక్ షూటింగ్‌ను పూర్తి చేయడంలో బిజీగా ఉన్నారు. దీన్ని ముగించిన వెంటనే 'గోల్‌మాల్ 5' సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నార"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## మగజాతి ఆణిముత్యాలు

**వీరు ఉలవల, బుచ్చిబాబు, వైష్ణవి, పవన్**

ఎన్ని యుద్ధాలు చేసినా... ఎక్కడో శత్రుశేషం మిగిలిపోయిందన్న వెలితి ఆ ముగ్గురిలోనూ అలా ఉండిపోయింది. ఇంతకీ ఆ ముగ్గురు ఎవరు? ఎవరిపై యుద్ధం చేశారు? మగజాతి గర్వించదగ్గ ఆణిముత్యాలు అని వాళ్లని ఎందుకన్నారో తెలియాలంటే 'పురుషః' చూడాల్సిందే. పవన్‌కల్యాణ్, సప్తగిరి, కసిరెడ్డి రాజ్‌కుమార్ ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రమిది. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్ కథనాయికలుగా నటించారు. వీరు ఉలవల దర్శకుడు. బత్తుల కోటేశ్వరరావు నిర్మాత. పెళ్లి తర్వాత ముగ్గురు యువకులు పడిన అవస్థల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా టీజర్‌ని ఇటీవల ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సానా విడుదల చేశారు.

## కామెడీ చేయడం కత్తిమీద సామే!



"అసభ్యతకు తావులేని మంచి వినోదాత్మక కుటుంబ కథ చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించడం నాకిష్టం. 'నారీ నారీ నడుమ మురారి' కూడా అలాంటి స్వచ్ఛమైన వినోదంతోనే అందర్నీ నవ్విస్తుంది" అన్నారు దర్శకుడు రామ్ అబ్బరాజు. 'సామజవరగమన' విజయం తర్వాత ఆయన నుంచి వస్తున్న ఈ సినిమాలో శర్వానంద్ హీరోగా నటించారు. సంయుక్తా మేనన్, సాక్ష వైద్య కథనాయికలు. ఈ చిత్రం ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు రామ్ అబ్బరాజు.

"ఇది పండగ చిత్రమే కానీ.. తొలుత సంక్రాంతికి తీసుకురావాలన్న ఆలోచనైతే లేదు. దసరా, దీపావళి ఇలా ఏదోక పండగ సీజన్‌కు రావాలనుకున్నాం. ఆఖరికి అది సంక్రాంతికి కుదిరింది. నిజానికి దీనికి ముందు శర్వానంద్ 'బైకర్' చిత్రం విడుదల కావాల్సింది. కొన్ని కారణాల వల్ల అది వాయిదా పడటంతో మాకు పండక్కి వచ్చే అవకాశం దొరికింది. చిన్నప్పటి నుంచి సంక్రాంతికి ఎన్నో చిత్రాలు చూస్తూ పెరిగా. ఇప్పుడు దర్శకుడిగా తొలిసారి పండక్కి నా సినిమా రావడమన్నది చాలా ఆనందాన్నిస్తోంది".

"ఇది మంచి యూత్‌ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్. కుటుంబంతో కలిసి హాయిగా చూసి నవ్వుకునేలా ఉంటుంది. ఒకే ఆఫీస్‌లో ఇటు ప్రేయసికి.. అటు మాజీ ప్రేయసికి మధ్య నలిగిపోయే కుర్రాడి కథ ఇది. నిజానికి ఇలా ఇద్దరమ్మాయిలు, ఒకబ్బాయి అనగానే ముక్కోణపు ప్రేమకథ అనుకుంటారు. కానీ, దీంట్లో 'సామజవరగమన'లో ఉన్నట్లు చాలా కొత్త పాయింట్ ఉంది. అదేంటన్నది వెండితెరపై చూడాల్సిందే. శర్వానంద్ వినోదాత్మక చిత్రాల్లో అదరగొట్టేస్తారు. 'రన్ రాజా రన్', 'మహానుభావుడు' లాంటి వినోదాత్మక చిత్రాల తర్వాత తన నుంచి వస్తున్న ఎంటర్‌టైనర్ ఇది. కచ్చితంగా ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్విస్తుంది".

"కామెడీ నా బలం. అగ్ర హీరోలతో కలిసి పనిచేసే అవకాశమొచ్చినా నాదైన శైలిలో మంచి వినోదాత్మక కథ చెప్పే ప్రయత్నమే చేస్తా. ప్రస్తుతం శ్రీవిష్ణుతో మైత్రీ మూవీస్ సంస్థలో ఓ సినిమా చేయనున్నా. అది క్రైమ్ కామెడీ జానర్‌లో ఉంటుంది. ఆ తర్వాత మా ఇద్దరి కాంబోలోనే 'సామజవరగమన 2' చేయాలన్న ఆలోచనలున్నాయి".

"ఈరోజుల్లో కామెడీ చేయడం కత్తి మీద సాము. కథలో సందర్భానుసారంగా కామెడీ వస్తే ఆటోమెటిక్‌గా ప్రేక్షకుల మోముల్లో నవ్వులు పూస్తాయి. అలాంటి వినోదం ఈ చిత్రంలో ఉంది. ద్వితీయార్థంలో భావోద్వేగాలు చక్కగా పండాయి. సత్య, సుదర్శన్, వెన్నెల కిశోర్ పాత్రలు ఫన్నీగా ఉంటాయి. సహజంగానే నేను చాలా సరదాగా ఉంటా. అందుకే నా సినిమాల్ని ఇలా ఉండేలాగే తీర్చిదిద్దుకుంటుంటా. ఈ చిత్రంలో శ్రీవిష్ణు అతిథి పాత్రలో అలరిస్తారు. సంయుక్త, వైద్య పాత్రలకు చాలా ప్రాధాన్యతఉంటుంది".

## వాస్తవ సంఘటనలతో 'సైలెంట్ స్క్రీమ్స్'



తెలంగాణలో జరిగిన యథర్థ సంఘటనల ఆధారంగా రూపొందిన 'సైలెంట్ స్క్రీమ్స్' సిరీస్ సంక్రాంతిని పురస్కరించుకుని సన్ నెక్ట్స్ ద్వారా విడుదల కానున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. వరంగల్, ఆసిఫాబాద్, నల్గొండ జిల్లాల్లో జరిగిన ఘటనల ఆధారంగా ఓ క్రైమ్ డాక్యుమెంటరీగా రూపొందిన ఈ సిరీస్ ప్రముఖ కథనాయిక శ్రుతిహాసన్ వ్యాఖ్యానంతో సాగుతుంది. నేరాల వివరాలకే పరిమితం కాకుండా, న్యాయం కోసం బాధితులు సాగించిన పోరాటానికి, వాళ్ల మౌన వేదనకి అద్దం పడుతూ ఈ సిరీస్ సాగుతుందని సన్‌నెక్ట్స్ ఓ ప్రకటనలో పేర్కొంది.

## నూతన పట్టాదార్ పాస్బుక్ పంపిణీ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వందే.

**-భూ హక్కు పత్రాలు పంపణితో రైతుల ఆనందం.**
**-ఎస్ మల్లాపురంలో రైతులకు పాసుబుక్కులు పంపిణీ.**



కుందుర్పి, జనవరి, 10, జనసముద్రం న్యూస్ ;
రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే అని టిడిపి నాయకులు పేర్కొన్నారు.
గురువారం మండల పరిధిలోని రీ సర్వే పూర్తయిన ఎస్ మల్లాపురం గ్రామంలో రైతన్నలకు నూతన రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను టిడిపి నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎస్ మల్లాపురం లో మొత్తం 216 పాస్బుక్కులు మంజూరు కాగా, 174 మంజూరు చేసామని, మిగిలిన 42 పాసుపుస్తకాలు పంపణీ చేయాలని తెలిపారు.
**టిడిపి నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.**
రెవిన్యూ సమస్యలు తగ్గించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వంభూములులో రీసర్వే పూర్తి యిన గ్రామాలలో కొత్త పాసుపుస్తకాలు పంపణీ చేసామని పేర్కొన్నారు. మన సియం గత ఎన్నికల సమయంలో భూమే ప్రణణంగా బతికే రైతులు కు భూ సమస్యలు లేకుండా చేస్తామని ఇచ్చిన హామిమేరకు నేడు నూతన సంవత్సర కానుకగా రైతులు కు ప్రభుత్వ రాజముద్ర కలిగిన పాసుపుస్తకాలు పంపణీ పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు అన్నారు. గతంలో జగన్ రెడ్డి బొమ్మ పాసుపుస్తకాలు పైన వుండేదన్నారు. ఇపుడు కొత్త పాసుపుస్తకాలు పైన రాజు ముద్ర వచ్చిందన్నారు. అది మన కూటమి ప్రభుత్వం గొప్ప తనమన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దాసరి ,ఓబులేష్, డిప్యూటీ తాసిల్దార్ , ఆర్ , తిప్పేస్వామి, రీసర్వ్ డిటి, కళ్యాణ దుర్గం మాజి మార్కెట్ యార్డ్ డైరెక్టర్, రుద్రంపల్లి టిడిపి గ్రామ కమిటి అధ్యక్షుడు, గంగాధర, మాజీ సర్పంచ్,మరిది హెచ్, ప్రభాకర్, వి,అర్,ఓలు,అశోక, రాకేష్, మూర్తి,

## గుంటూరు ఎంపీ చేతుల మీదుగా రైతుకు పురస్కారం అందజేత.






**-జిల్లాలోని మారుమూల గ్రామం నిజవల్లి గ్రామీణ రైతు జిటి ,బాల వరదరాజు.**
**-2017లో జాతీయ ఉత్తమ రైతు అవార్డుకు ఎంపిక.**
**-ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రైతు అవార్డు అందుకున్న వైనం.**
**-పురస్కార జ్ఞాపికను అందుకోవడం చాలా గర్వంగా ఉంది...**


కుందుర్పి, జనవరి, 10,జనసముద్రం న్యూస్;
మండల పరిధిలోని నిజవల్లి గ్రామవాసి రైతన్న మల్బరీ పంట సాగులో అంకిత భావంతో పనిచేశారు.
ఈ క్రమంలోనే 2026 సంక్రాంతి పరదినం సందర్భంగా సంక్రాంతి పురస్కారాన్ని జిల్లాలోని మారుమూల ప్రాంతమైన కర్ణాటక సరిహద్దుకు ప్రాంతమైన గ్రామీణ ప్రాంతపు మల్బరీ రైతు జీటీ, బాల వరదరాజుకు గురువారం గుంటూరులో పార్లమెంట్ సభ్యులు,యంపి, చేతలు మీదుగా, పద్మశ్రీ ఎడ్లపల్లి, వెంకటేశ్వరరావు రైతు నేస్తం ఫౌండేషన్ మరియు, విజ్ఞాన్స్ డ్రీమ్స్ యూనివర్సిటీ నుంచి పురస్కారాన్ని అందుకొని ఇతరులకు ఆదర్శంగా స్ఫూర్తిగా నిలిచారు. ఆదర్శ రైతుకు జిటి, బాల వరదరాజుకు నిర్వాహకులు ఆకుపచ్చ టవాలను కప్పి చిన్నపాటి మెమెంటో జ్ఞాపికను బహూకరించారు. ఇతను 2017 సంవత్సరంలో జాతీయ ఉత్తమ మల్బరీ రైతు అవార్డును మన ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతులమీదుగా గతంలో అవార్డును అందుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఏది ఏమైనా కృషి ,పట్టుదల, ప్రతిభ ఈ మూడు అంశాలు మిళితమైతే ఆచరణలో ఏదైన సాధించలేని విజయం ఏది లేదంటూ ఆదర్శ రైతు బాలవరదరాజు సంక్రాంతి పురస్కార పత్రం జ్ఞాపికను అందుకొని నిరూపించాడు.
**ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.**
తనకు సంక్రాంతి పురస్కారం అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం రసానిక ఎరువులను వాడడం స్వస్తి పలికి, ఆధునిక కాలానికి అనుగుణంగా సేంద్రియ ఎరువులను వినియోగించి, మల్బరీ పంట సాగులో అధిక దిగుబడులను సాధించడానికి విశేష కృషి చేయడంతోనే ఈ పురస్కారం అందుకోవడానికి సాధ్యమైందని రైతు ఆనందం వ్యక్తం చేశారు. నిజవల్లి రైతు సంక్రాంతి పురస్కారాన్ని అందుకోవడం పట్ల మండల పలువురు ,ఆ గ్రామ రైతులు రైతులు బాల వరదరాజుకు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లవల్లి కోటేశ్వరరావు అంతిమయాత్ర



ఆగిరిపల్లి, జనవరి 10 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )
ఆగిరిపల్లి మండలం నుగొండపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రస్తుత ఎంపీటీసీ మల్లవల్లి కోటేశ్వరావు అనారోగ్య కారణంగా నిన్న రాత్రి మృతి చెందారు, వారికి ఆగిరిపల్లి మండలం మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధ్యక్షుడు ముద్ర బోయిన వెంకటేశ్వరరావు, ఘన నివాళులు అర్పించారు. నూజివీడు గౌడ సంఘ నేత మరియు జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి, మరియు శివరామకృష్ణ, ఆగిరిపల్లి మండల మాజీ టిడిపి అధ్యక్షుడు కొండ మంగయ్య యూత్ నాయకులు తదితరులు అంతమ యాత్రలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నేత అధికారి కృష్ణ ఆధ్వర్యంలోనేడు వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి భారీ చేరికలు



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 10:
జనసేన పార్టీ రాజంపేట సమన్వయ కర్త అధికారి కృష్ణ ఆధ్వర్యంలోవైసీపీ నుంచి జనసేన పార్టీలోకి భారీగా చేరికలు జరగనున్నాయి. ఒంటిమిట్ట మండలం వైసిపి పార్టీ నేతలు ఏబి నిత్యానంద రెడ్డి వై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 100 మంది వైసీపీ పార్టీ నుంచి జనసేన పార్టీలో చేరన్నారు .ఈనెల 11వతేదీన10.30 గంటలకు స్థానిక హరిత హెూటల్ లో ఈ చేరికలు కార్యక్రమం జరగనుంది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిసింది.

## నేత్రపర్వంగా శ్రీనివాసుని గ్రామోత్సవం.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 10 ద్వారకాతిరుమల.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు శనివారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు. అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో నేషనల్ యూత్ ఫెస్టివల్ డే . మరియు సంక్రాంతి సంబరాలు.





జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (మైలవరం) డిసెంబర్ 10:
స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ యూత్ ఫెస్టివల్ డే – వివేకానంద జయంతి సందర్భంగా ఎన్ .ఎస్.ఎస్.యూనిట్, కృతి క్లబ్ , ఐ సీ సీ సహేలి గర్ల్స్ క్లబ్ మరియు ఎన్ .సి.సి. ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో సంక్రాంతి సంబరాలను (భోగిమంటలు) , రంగోలి, కైట్ఫెస్టివల్,కోలాటం, హరిదాసులు) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మరియు మినిస్టర్ అఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారి ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్, ఆరోగ్య శుభ్రతా, పోషణ మరియు వివేకానంద గురించి స్పీచ్ వంటి కార్యక్రమాలను కళాశాల ఎన్ .ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల హానరరీ చైర్మన్ శ్రీ.లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి. ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మరియు ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు.
ఈ సందర్భంగా హానరరీ చైర్మన్ శ్రీ .లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పల్లెలలో ఎక్కువ అనందాన్ని కలిగిస్తుందని, కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయం ఇది. ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు దర్శనమిస్తాయి. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకు ముగ్గుల్లో గొబ్బెమ్మలను పెట్టి పూలతో అలంకరించి పాటలు పాడతారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు . మాట్లాడుతూ విద్యార్దునులు సృజనాత్మక నైపుణ్యాలు ప్రదర్శించటం చాలా అవసరమని మరియు రంగోలి అనేది అదృష్టాన్ని స్వాగతించే సాంప్రదాయ రూపమని తెలిపారు . చివరిగా హానరరీ చైర్మన్ శ్రీ .లకిరెడ్డి జయ ప్రకాష్ రెడ్డి . లకి రెడ్డి అన్నపూర్ణ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు మరియు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది కి నగదు బహుమతి మరియు సర్టిఫికెట్స్ ను నా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్, డీన్స్, వివిధ విభాగాధిపతులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్ యస్. ఉమా మహేశ్వర రెడ్డి, కృతి క్లబ్ కో ఆర్డినేటర్ శ్రీ.బి.కళ్యాణ్ కుమార్, ×జజ సహేలి గర్ల్స్ క్లబ్ ప్రిసైడింగ్ ఆఫీసర్ డా.ఓ .రమాదేవి , ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్, కోఆర్డినేటర్లు, ఎన్.సి.సి కోఆర్డినేటర్ శ్రీమతి.ఆర్.పవిత్ర మరియు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు పనుల పరిశీలన చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం జనవరి-10 జనసముద్రం ప్రతినిధి సురేష్
గన్నవరంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహఏర్పాటుపనులుశరవేగంగా జరుగుతున్నాయి.
ఈ నిర్మాణ పనులను గన్నవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విగ్రహాన్ని క్రేన్ సహాయంతో పీఠంపై అమర్చుతున్న ప్రక్రియను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం గన్నవరం నడిబొడ్డున ఒక విశిష్ట గుర్తింపుగా నిలిచేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విగ్రహం చుట్టూ జరుగుతున్న ఇతర నిర్మాణ పనులను, నాణ్యతను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ప్రారంభోత్సవానికి సమయం దగ్గరపడుతున్నందున, ఎక్కడా జాప్యం లేకుండా పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా విగ్రహాన్ని ఆవిష్కరణకు సిద్ధం చేయాలని, ఫినిషింగ్ పనుల్లో ఏమాత్రం రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.
ఎన్టీఆర్ విగ్రహం గన్నవరం నియోజకవర్గానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, గన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, రాష్ట్ర టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్నా, పాలడుగు నాని, బుస్సే నాగప్రసాద్, కాసర్నేని రంగబాబు, తంగిరాల శ్రీనివాసరావు, జాస్తి మురళీకృష్ణ, సూరిబోయిన రాంబాబు, మోర్ల రాంబాబు, మద్దినేని వెంకటేశ్వరరావు, ఏఈ దాసు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ నందు ఘనంగా సంక్రాంతి సంబరాలు









గన్నవరం జనవరి 10 జనసముద్రం ప్రతినిధి సురేష్
భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేది మన దేశంలో జరుపుకునే పండగలే అని నవభారత్ హై స్కూల్ కరస్పాండెంట్ షేకిమామ్ ఈరోజు నవభారత్ హై స్కూల్ నందు జరిగిన సంక్రాంతి సంబరాలు నందు పాల్గొంటు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా పాఠశాల లో చదివే విద్యార్థిని విద్యార్థుల తల్లులకు పలు పోటీలను నిర్వహించారు .ముందుగాఉదయంముగ్గులపోటీలనునిర్వహించారు . అనంతరం మరో మూడు రకాల పోటీలను మహిళలకు నిర్వహించడం జరిగింది.
అనంతరం పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ ద్వితీయ తృతీయ మరియు కన్సలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది..
విద్యార్థిని విద్యార్థులు సేకరించిన బొమ్మలతో బొమ్మల కొలువును చక్కగా అలంకరించారు.
విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంప్రదాయక దుస్తులు ధరించి భోగిమంటల చుట్టూ ఆడి పాడారు. అనంతరం గాలిపటాలను ఎగరవేశారు.. హరిదాసు వేషధారణ శ్రీ విశేషంగా ఆకట్టుకుంది పాఠశాల ప్రధానోపాధ్యాయిని షేక్ జాకిర సుల్తానా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పాత నేరస్తులు ఐదు మంది పై ఒక సంవత్సరం పాటు బైండోవర్




ఆగిరిపల్లి, జనవరి 10,( జన సముద్రం ప్రతినిధి సురేష్)
సంక్రాతి పండుగ సందర్భంగా నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ / ఎక్సైజ్ బి. శ్రీలత, ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ / ఎక్సైజ్ నాగ ప్రభు కుమార్ మరియు ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ / ఎక్సైజ్ ఆఫీసర్ అవులయ్య ఆదేశాల మేరకు, నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నవోదయం--2.0 కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు (05) మందిని అగిరిపల్లి తహసిల్దార్ (మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్) ఎదుట హాజరు పరచి బైండ్ ఓవర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో, ఈ బైండ్ ఓవర్ ఒక (01) సంవత్సరం కాల పరిమితి కలిగి ఉంటుందని,
ఈకాల వ్యవధిలో మరల ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తుల నుండి లక్ష రూపాయలు (రూ.1,00,000/-) జరిమానా విధించబడుతుందని మరియు ప్రభుత్వ పథకాలు రద్దు చేయబడతాయని పాత నేరస్తులను హెచ్చరించారు.
1)ముక్కు శ్రీనివాస రావు తండ్రి సుబ్బా రావు నివాసము కొమ్మూరు
2) పలగాని పాపారావు తండ్రి వెంకటేశ్వరరావు నివాసం చొప్పరమట్ల గ్రామం
3)బెజవాడ వెంకటేశ్వరమ్మ భర్త శ్రీనివాసులు నివాసం కల్లటూరు
4)నల్ల నాగేంద్రరావు తండ్రి కృష్ణయ్య నివాసం సీతారాంపురం
5)మల్లెల శివ నాగరాజు తండ్రి కోటేశ్వరరావు నివాసం సీతారాంపురం
6)మధు రాము సన్నాఫ్ సుబ్బారావు నివాసం నెక్కలం గొల్లగూడెం
7)పలగాని అంజలి భర్త శివయ్య నివాసం ఆగిరిపల్లి
నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి నూజివీడు ముసునూరు చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన నాటు సారాయి తయారుచేసిన అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సప్లై చేసే వ్యాపారుల పైన మరియు నాటు సారా తయారీ ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి అన్నదానానికి విరాళాలు





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.10.
గుడివాడ పట్టణశీ పాటి మీద జగన్నాధపురంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు తలనీలాలు సమర్పించిన మరియు దూరప్రాంత భక్తులకు ప్రతి శనివారం నిర్వహించబడే అన్న సమారాధన కార్యక్రమంనకు గన్నవరం వాస్తవ్యులు శ్రీ చిమాట రాజ గోపాల్ - రూపవతి దంపతులు మరియు కుటుంబ సభ్యులు శాశ్వత అన్నదాన పథకం నిమిత్తం10,000/- అక్షరాలా పదివేల రూపాయలు సొమ్ము మరియు నందివాడ మండలం అనమాన పూడి గ్రామ వాస్తవ్యులు శ్రీ గుర్రాల సత్యనారాయణ సీతమ్మ దంపతులు మరియు కుటుంబ సభ్యులు శాశ్వత అన్నదాన పథకం నిమిత్తం10,116/- అక్షరాలా పదివేల నూట పదహారు రూపాయలు నగదు సొమ్ము ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావుకు అందజేసియున్నారు.
సదరు సొమ్మును దేవస్థానం పేరున గల బ్యాంకు నందు శాశ్వత అన్నదాన పథకంలో ఎఫ్. డి. ఆర్. గా జమ చేయడం జరుగుతుందని తెలియజేసినారు. విరాల దాతలకు శ్రీ స్వామివారి శాసనసస్త్రం మరియు ప్రసాదములు అందజేసి ఉన్నారు.

# చిరుమామిళ్లతో చెలిమి చెదరనిది..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 10**

వైసీపీ పేటిఎం బ్యాచ్ ఎంత విషప్రచారం చేసినా.., తనతో చిరుమామిళ్ల మధుబాబు తో ఉన్న చెలిమి చెదరనిదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తేల్చి చెప్పారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయంగా తనను తట్టుకోలేకపోతున్న తరుణంలో నియోజకవర్గంలో చిరుమామిళ్ల యాక్టీవ్ అవ్వడం జీర్ణించుకోలేక బ్లూ మీడియా, బులుగు బ్యాచ్ తప్పుడు వదంతులను వండివారుస్తోందని క్లారిటీ ఇచ్చారు. రాజకీయంగా కష్టపడి, నష్టపోయిన వ్యక్తి చిరుమామిళ్ల మధుబాబు అని.., ఆయనకు పార్టీలో, ప్రభుత్వంలో మంచి స్థానం కల్పించాని గతంలోనే ఆయన సిఫార్సు లేఖను సీఎం చంద్రబాబుకు అందజేసానన్నారు. పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తించి ఆయనకు పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ పదవీని అందించిందని చెప్పారు. ఎవరు ఎంత కష్టపడినా టీడీపీ ఉన్నతి కోసమేనని, జెండా కోసం అందరూ పాటుపడాల్సిందేనని వివరించారు. ఇప్పటికైనా లేనిపోని దుష్ప్రచారాలు మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం..!







**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 10**

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు.

భూ వివాదాలు, రెవిన్యూ సమస్యలు, నూతన పింఛన్ల మంజూరు వంటి అనేక సమస్యలపై ప్రజలు అర్జీల రూపంలో సమస్యను ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై స్పందించిన ఆయన.., తక్షణమే పరిష్కరించాలని సంబంధింత శాఖాధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి భక్తుల రద్దీ..



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.10.**

మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తుల రద్దీ అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు
పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో ఈ అన్న సమారాధన జరిగిందని నిర్వహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# ఘనంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు



**ఆగిరిపల్లి, జనవరి 10,( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**

పోతవరప్పాడు, అగిరిపల్లి,ఎన్.ఆర్.ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పొతవరప్పాడు, అగిరిపల్లి లో 10-01-2026 న మకర సంక్రాంతి పర్వదినాన్ని
పురస్కరించుకొని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా ఏలూరు ఆర్‌టీఓ ఎస్. బాలేందు శేఖర్, కృష్ణవేణి, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ (అగిరిపల్లి) మరియు అన్నపూర్ణ హాజరై విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యతపై విలువైన సూచనలు అందించారు.

అదే కార్యక్రమంలో కళాశాల అతిథులుగా సంస్థ చైర్మన్ డా. రావి వెంకట్ రావు, సీఈఓ ఎం. తేజ సాయి, ప్రిన్సిపాల్ డా. సి. నాగ భాస్కర్, డైరెక్టర్ డా. జి. సాంబ శివ రావు పాల్గొని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా రంగవల్లులు, సంప్రదాయ వస్త్రధారణ, భోగి పండుగ విశేషాలు, సంప్రదాయ ఆటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడాయి. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సి. నాగ భాస్కర్ మాట్లాడుతూ, “సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడమే కాకుండా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, క్రమశిక్షణ మరియు ఐక్యతను పెంపొందిస్తాయి” అని తెలిపారు.

చివరగా సంస్థ యాజమాన్యం అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమం విజయవంతంగా ముగించారు.

# సంక్రాంతి రిపబ్లిక్ డే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం







**అర్ధవీడు జనవరి 10 (జనసముద్రం న్యూస్)**

సంక్రాంతి మరియు రిపబ్లిక్ డే పండుగలను పురస్కరించుకొని అర్ధవీడులో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది.

ఈ టోర్నమెంట్‌కు అర్ధవీడు ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్‌తో పాటు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఐ. సుజాత రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ ఐ. సుజాత మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపాలని, ఇటువంటి టోర్నమెంట్లు ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడాకారులు, స్థానిక ప్రజలు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# అశ్రునయనాల మధ్య ఏఆర్ఎస్ఐ ఓబయ్య అంతిమ యాత్ర: పోలీసు లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు

**- ఓబయ్య మృతి పట్ల జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి తీవ్ర సంతాపం.**
**- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా; రూ. 1 లక్ష తక్షణ ఆర్థిక సాయం అందజేత.**
**- విధుల పట్ల అంకితభావం కలిగిన అధికారిని కోల్పోవడం బాధాకరం: ఎస్పీ**





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 10:**

అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో ఆర్మ్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఆర్ఎస్ఐ) గా విధులు నిర్వహిస్తున్న దండు ఓబయ్య (55) గారి అకాల మృతి పట్ల, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు, తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేశారు. శనివారం పీలేరు మండలం తలుపుల గ్రామంలోని పెద్ద హరిజనవాడ వద్ద అశ్రునయనాల మధ్య ఆయన అంత్యక్రియలు ముగిశాయి.

1992లో ఏఆర్ కానిస్టేబుల్‌గా చిత్తూరు జిల్లాలో ప్రస్థానం ప్రారంభించిన ఓబయ్య గారు, తన సుదీర్ఘ సర్వీసులో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పనిచేశారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో ఏఆర్ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విధులకు వెళ్తుండగా గుండెపోటు రావడంతో తిరుపతిలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేలోపే ఆయన కన్నుమూశారు. ఆయన మృతి పోలీసు శాఖకు తీరని లోటని ఎస్పీ గారు పేర్కొన్నారు.

ఓబయ్య గారి మృతి వార్త తెలిసిన వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ గారు.. ఆర్ఐ (అడ్మిన్) వి.జె. రామకృష్ణను సమన్వయకర్తగా నియమించి, అంత్యక్రియలు దగ్గరుండి గౌరవప్రదంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఓబయ్య గారి సతీమణి నిర్మలను, కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణ ఖర్చుల నిమిత్తం రూ. 1 లక్ష నగదును అందజేశారు. వారి కుటుంబానికి శాఖ పరంగా అందాల్సిన అన్ని ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చూస్తామని ఎస్పీ గారు హామీ ఇచ్చారు.

తలుపుల గ్రామంలో జరిగిన అంతిమ యాత్రలో ఆర్ఐ(అడ్మిన్)వి.జె.రామకృష్ణ, ఆర్ఎస్ఐ శ్రీనివాసులు మరియు తోటి పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

ఓబయ్య గారి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ పోలీసు అధికారులు, గ్రామస్తులు ఆయనకు కడసారి వీడ్కోలు పలికారు.

# అభివృద్ధికి అడ్డుపడితే తోలు తీస్తాం..!

**- కుప్పంతో సమానంగా అభివృద్ధి పరుగులు ..!**
**- అరాచక శక్తులకు అభివృద్ధితోనే సమాధానం..!**
**- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం..**



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 10**

సర్వతోముఖాభివృద్ధి వైపు నియోజకవర్గం పరుగులు పెడుతున్న వేళా రాజకీయంగా కుట్రపన్ని అడ్డుకోవాలని చూస్తే తోలు తీస్తాం అని వైసీపీ సోషల్ మీడియా మూకలను ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలో పలు అభివృద్ధి పనులు పట్టాలెక్కిన తరుణంలో వాటిని పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు జల్ మిషన్ పథకం ద్వారా రూ. 1200 కోట్లతో భారీ వాటర్ గ్రిడ్ ను నెలకొల్పి..,

నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ మరో ఏడాదిలో తాగునీరు అందించబోతున్నామని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో పెద్ద ఎత్తున వాటర్ పైప్స్ అందుబాటులోకి వచ్చాయని..., ఆ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు హడలిపోతున్నారని ఎద్దేవా చేశారు.

నాడు పిన్నెల్లి సోదర్ల అరాచకాన్ని చూసిన ప్రజలు.., నేడు కూటమి ప్రభుత్వ హయంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రశంసిస్తున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న మౌళిక వసతుల అభివృద్ధిని చూసి.., వైసీపీ నేతలకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. దమ్ముంటే మాజీలైన గోపిరెడ్డి, పావుకాసు రెడ్డి అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పంతో సమానంగా మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.

**అరాచక శక్తులకు అభివృద్ధితోనే సమాధానం..!**

వైసీపీ ప్రత్యేక రాజ్యాంగం అంటూ మూకలు సోషల్ మీడియాలో చేస్తున్న రాద్ధాంతం అంతా అరాచకం, దోపిడి, దౌర్జన్యాలు, శవ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. అటువంటి అరాచక శక్తులకు అభివృద్ధితోనే సమాధానం చెప్తామన్నారు. టీడీపీ సోషల్ మీడియా చూస్తే అంతా అభివృద్ధి, సంక్షేమమే ఉంటుందని.., రాజారెడ్డి రాజ్యాంగం పేరుతో రాష్ట్రంలో సృష్టించిన రక్తపాతానికి ప్రజలు 11 సీట్లు ఇచ్చి జగన్ ను ఇంట్లో కూర్చొపెట్టినా ఇంకా సిగ్గురాలేదని గుర్తు చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్ అండ్ కో దళితులనుఊచకోస్తే.కూటమి ప్రభుత్వం హయంలో ముఖ్యమంత్రిచంద్రబాబువారినిహక్కున చేర్చుకుంటూ ఆదుకుంటున్నారన్నారు.

దళిత మేధావి డాక్టర్ సుధాకర్ కుటుంబానికి నష్టపరిహారం ప్రకటించి, ఆయన కుమారుడికి ఉద్యోగం ఇవ్వడం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం .50000. అన్నదానం విరాళం.



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.10.**

గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ప్రతి శనివారం తలనీలాలు సమర్పించిన మరియు దూరప్రాంత భక్తులకు నిర్వహించబడే అన్న సమారాధన కార్యక్రమమునకు గుడివాడ పట్టణ వాస్తవ్యులు శ్రీమతి చల్లగుళ్ల విమలా దేవి గారు మరియు వారి కుమారుడు వెంకట సుబ్రహ్మణ్య వరప్రసాద్ - పద్మజ రాణి దంపతులు శాశ్వత అన్నదాన పథకం నిమిత్తం 50,000/- అక్షరాలా యాభై వేల రూపాయలు నగదు ను ఆలయ కార్య నిర్వహణ అధికారి కందులు వేణుగోపాలరావు మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ లింగశీ శివరామ ప్రసాద్ మరియు సభ్యులు, అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులుగార్లసమక్షమునఅందజేసియున్నారు. ఈ సందర్భంగా విరాళ దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రము మరియు ప్రసాదములు అందజేసియున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మరియు కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ శ్రీ స్వామివారి దేవస్థానం యందు వార్షిక ధనుర్మాస మహోత్సవములు భక్తులు సహాయ సహకారంతో అత్యంత వైభవపేతముగా నిర్వహించబడుచున్నవి అని రేపు అనగా 11.01.26 కూడారై కార్యక్రమం మరియు 13.01.26 శ్రీ గోదా శ్రీనివాసుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవముగా నిర్వహించబడునని సదర కార్యక్రమంలో గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించి పునీతులు కాగలరని కోరియున్నారు. శ్రీ స్వామి వారి దేవస్థానం నందు 1993 వ సంవత్సరం నుండి భక్తుల సహాయ సహకారములతో తలనీలాలు సమర్పించిన మరియు దూర ప్రాంత భక్తుల యొక్క సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమమును దాతల యొక్క అభీష్టం మేరకు ప్రారంభించడం జరిగి యున్నది అని, అప్పటినుంచి ఇప్పటివరకు నిర్విరామంగా తలనీలాలు సమర్పించిన మరియు దూరప్రాంత భక్తులకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ శ్రీ స్వామి వారి అన్న ప్రసాదం చేకూరే విధముగా నిర్వహించబడుచున్నది అని అందులకు సహకరిస్తున్న ప్రతి ఒక్క భక్తునికి ధన్యవాదములు తెలియజేసినారు.

# నూతన సిమెంట్ రోడ్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 10**

లక్కీరెడ్డిపల్లి మండలం దిన్నెపాడు గ్రామం వడ్డేపల్లి అభివృద్ధి కోసం దాదాపు 12 లక్షల రూపాయల ఖర్చుతో సిమెంట్ రోడ్లకు టెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ , మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి గారు,మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ , రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు , క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం లక్కిరెడ్డిపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు లక్ష్మీరాజు , చెరువు చైర్మన్ మోహన్ రెడ్డి,మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి , సర్పంచ్ లక్ష్మీనారాయణ,టిడిపి సీనియర్ నాయకులుయాగంటిపాపయ్య,సిద్ధకవెంకటరామరెడ్డి, ధర్మరాజు,రామరాజు, శ్రీకాంత్ రాజు, వెంకట రాజు, రఘురామరాజు,నరసరాజు,సుబ్బరాజు,ఓబులేసు, సంజీవరాజు, పీరయ్య, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు,గురుస్వామి రమణ చింతకుంటపల్లి బాబు, డీలర్ అన్వర్ భాష, తెలుగు యువత అధ్యక్షుడు ఫకీరయ్య, మురికి నాటి వెంకటరమణ, యోగాంజుల్ రెడ్డి, నాగ మల్లయ్య నాయుడు, రెడ్డప్ప రెడ్డి, కిరణ్, బిజెపి కృష్ణయ్య, రిజ్వాన్, అచ్చిరాజు, సురేంద్ర రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, రహీం,టిడిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 10 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శనివారం వేలేరుపాడు వాస్తవ్యులు ఇట్టా రాంబాబు రూ. 1,00,116/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం అధికారులు విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా మాచర్ల 26వ వార్డులో
## జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరుగనున్న ముగ్గుల పోటీలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల , జనవరి 10:**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలోప్రత్యేకకార్యక్రమం నిర్వహించనున్నారు. మాచర్ల పట్టణ జనసేన పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఫారూఖ్ ఆధ్వర్యంలో 26వ వార్డు నందు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ముగ్గుల పోటీ జరగనుంది. ఈ పోటీలో 26వ వార్డులో నివసించే మహిళలు, ఆడపిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించాలని నిర్వాహకులు కోరారు. సంక్రాంతి పండుగలో భాగంగా మహిళల సాంస్కృతిక ప్రతిభను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

**ఈ సందర్భంగా షేక్ ఫారూఖ్ మాట్లాడుతూ..**
ఇటువంటి కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చడమే కాకుండా,



మహిళల సృజనాత్మకతను వెలికి తీయడంలో దోహదపడతాయన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ





ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫారూఖ్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం పాల్గొన్న మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 10**
లక్కిరెడ్డిపల్లి మండలం దీన్ని పాడు గ్రామం లోని నరసింహారాజు గారి పల్లెలో ఏర్పాటు చేసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన కళ్యాణోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి . భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించాడు,



ఊరి, మండల, నియోజక వర్గ ప్రజలు ఈ నూతన సంవత్సరం లో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించాడు ఊరి ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశాడు
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ,మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ గారు, రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు , క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం , లక్కిరెడ్డిపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు లక్ష్మీరాజు గారు, చెరువు చైర్మన్ మోహన్ రెడ్డి,మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి , సర్పంచ్ లక్ష్మీనారాయణ,టిడిపి సీనియర్ నాయకులుయాగంటిపాపయ్య,సిద్ధకవెంకటరామరెడ్డి , ధర్మరాజు,రామరాజు, శ్రీకాంత్ రాజు, వెంకట రాజు, రఘురామ రాజు, నరసరాజు, సుబ్బరాజు, ఓబులేసు,సంజీవరాజు, పీరయ్య, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు, చింతకుంటపల్లి బాబు, డీలర్ అన్వర్ భాష, తెలుగు యువత అధ్యక్షుడు ఫకీరయ్య, మురికి నాటి వెంకటరమణ, యోగాంజుల్ రెడ్డి, నాగ మల్లయ్య నాయుడు, రెడ్డప్ప రెడ్డి, కిరణ్, బిజెపి కృష్ణయ్య, రిజ్వాన్, అచ్చిరాజు, సురేంద్ర రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, రహీం,టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్.

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 10:**
అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్... శనివారం ఉదయం.. చిన్నమండెం మండలం మల్లూరు మరియు వండాడి గ్రామాలు, లక్కిరెడ్డిపల్లి మండలం పందిళ్ళపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాలను ఆకస్మిక తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ సంబంధిత మండలాలతాసిల్దారులతో పట్టాదారు.
పాసుపుస్తకాలగురించి లబ్ధిదారులకు వివరిస్తున్నారా లేదా ఇప్పటివరకు ఎన్ని పాసుపుస్తకాలు పంపిణీ చేశారు వంటి పలు ప్రశ్నలు అడిగి తగు సూచనలు చేశారు. లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ పై సమగ్ర సమాచారం అందించి దానిని వాడుకుని వారంతట వారు భూమిని గుర్తించేలా తెలియజేయాలన్నారు.



ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ...
పట్టాదారు పాస్ పుస్తకాలలో పొందుపరిచిన వివరాలు సరిగా ఉన్నాయా లేదా అని అడిగి ఏమైనా



తప్పులుంటే, అర్జీ పెట్టుకొని పరిష్కరించుకోవచ్చని సూచించారు
ఈకార్యక్రమంలో సంబంధిత మండల తాసిల్దారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# కీ”శే”వున్నం సత్యనారాయణ జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాల పంపిణీ
## ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో



**జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 10:**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో
ఈ శనివారం దాతలుగా కీర్తిశేషులు వున్నం.
సత్యనారాయణజ్ఞాపకార్థంధర్మపత్నివున్నం.నాగరత్నమ్మ అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు వున్నం శ్రీనివాసరావు ధర్మపత్ని సీత కుమారుడు ఉన్నం శివ మల్లికార్జున చౌదరి మరియు కుటుంబ సభ్యులు సహకరించారు.
ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి. రామారావు, మహిళా సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, మద్దు హైమావతి,పల్లా పద్మ, చిన్ని అనంతలక్ష్మి, ఆతుకూరి అంజని, ఊటుకూరి వెంకాయమ్మ, సముద్రాల పద్మ, చింతల శారద, కజ్జం .అరుణ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జనవరి 18న ఖమ్మం నగరంలో జరిగే సిపిఐ శత వసంతాల వేడుకలను జయప్రదం చేయండి

**- భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు**
**- సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు,**
**- సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ చక్రవరం సత్యనారాయణ రాజు పిలుపు**

**జనసముద్రంన్యూస్, జనవరి 10;**
పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం మాచవరం గ్రామంలో వంద సంవత్సరాల సందర్భంగా సీపిఐ పార్టీ జెండాని ఆవిష్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల వేడుకలను ఘనంగా జరగనున్నాయని దానికి కార్యకర్తలందరూ నరసరావుపేట నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. 100 సంవత్సరాల ప్రస్తానంలో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు చేసిందని భూమి కోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం పోరాడిన పార్టీ సీపిఐ అని, సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించిన పార్టీ సిపిఐ అని వారన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి కోయి శ్రీను, రోద్ద అంజిరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే చిన్న జాను సైదా, సిపిఐ నాయకులు నందిగం అబ్రహాం, నందిగం బాబు, అంజయ్య తన్నీరు కోటయ్య, ముసునూరి వెంకటేశ్వర్లు, దేవరకొండ గోపికృష్ణ ,చిట్యాల శ్రీనివాస్ రెడ్డి ,మల్లెల వెంకటేష్ రెడ్డి, పుల్లగూర శ్రీను, వెన్న శ్రీనివాస్ రెడ్డి, యు.రాజు, ఆనంద్, గార్లపాడు ఆంద్రి తదితరులు పాల్గొన్నారు.



# తంబి గారి 81 వ వర్ధంతి వేడుకలు
## నవదిన ప్రార్ధనలు ఏడవ రోజు







**పెద్దఅవుట పల్లి, జనవరి 10 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**
నవదిన ప్రార్ధనలు ఏడవ రోజు రెవ ఫాదర్ నూతలపాటి కిషోర్ విచారణ గురువులు, కేసరపల్లి దివ్యబలిపూజ సమర్పించారు. “దివ్యబలిపూజ ప్రాముఖ్యత, తంబి ఆదర్శం” గురించి మాట్లాడుతూ, క్రైస్తవ కతోలికులకు దివ్యపూజ అత్యంత ప్రాముఖ్యమైన, గొప్ప ప్రార్ధనయని, అందుకే కతోలిక విశ్వాసులు దివ్యపూజాబలికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తారని, భక్తి శ్రద్ధలతో పాల్గొంటారని గుర్తు చేశారు.
దివ్య బలిపూజ విషయంలో బ్రదర్ జోసఫ్ తంబిగారు మనకి ఎంతో ఆదర్శం అని తెలిపారు. ఆయన సువార్త సేవా నిమిత్తమై పలు ప్రాంతాలు సందర్శించినప్పటికీ, క్రమం తప్పకుండా ప్రతిరోజూ దివ్యపూజలో మమేకమై, గొప్ప విశ్వాసంలో పాల్గొనేవారు. దివ్య సత్ప్రసాదములో క్రీస్తు నిజముగా కొలువైవున్నాడని దృఢముగా విశ్వసించాడు. ఇదే విషయాన్ని ఇతరులకు కూడా బోధించాడు. తాను ఎక్కడికి వెళ్లినా అనేకమందిని తనతోపాటు దివ్యబలిపూజకి తీసుకొని వెళ్లేవాడు. జోసఫ్ తంబి 81 వ వర్ధంతి మహోత్సవాలకు సంసిద్ధపడుతున్న మనం కూడా దివ్య బలిపూజ పట్ల దివ్య సత్ప్రసాదము పట్ల అచంచల విశ్వాసాన్ని పెంచుకోవాలని కతోలిక విశ్వాసులను కోరారు.
ఈ నాటి నవదిన ప్రార్ధనలో విద్యార్థులు, యువతీ యువకులు కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నవదిన ప్రార్ధన కొనియాడిన పొట్టిపాడు గ్రామ సంఘస్థులు కోసం ప్రార్ధించారు.
పూజానంతరం తంబి పుణ్యక్షేత్ర రెక్టర్ రెవ. ఫాదర్ జోసఫ్ పాలడుగు, విచారణ గురువులు రెవ. ఫాదర్ అభిలాష్ గోపు, సహాయక గురువులు కలిసి దివ్యబలిపూజ సమర్పించిన రెవ. ఫాదర్ నూతలపాటి కిషోర్ ని సన్మానించారు.

# భక్తులతో పోటెత్తిన శ్రీవారి క్షేత్రం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 10 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రెండవ శనివారం సెలవు కావడం తో ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది.గోవిందనామాలతో ఆలయ ప్రాంగణం శనివారం మార్మోగింది.వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో పోటెత్తాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి భద్రాజి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైనా అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

# పెద్దల జ్ఞాపకార్థం దాతలు నిత్యవసర సరుకులు రూపేనా, వస్త్రాలు రూపేనా, అందించు గొప్ప అవకాశం





**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జనవరి 10**
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు భోగి సంక్రాంతి కనుమ పండుగలు సందర్భంగా పెద్దల జ్ఞాపకార్థం వారి తనయులు ఆశ్రమంలో వృద్ధుల దివ్యాంగుల బాల బాలికల ఆకలి తీర్చుటకు పండుగల సందర్భంగా పెద్దల జ్ఞాపకార్థం నిత్యవసర సరుకులు మరియు వస్త్రాలు అందజేయు గొప్ప అవకాశం ఆశ్రమం బృందం ప్రత్యేకంగా కల్పిస్తున్నారు
పెద్దల జ్ఞాపకార్థం విరాళంగా నిత్యవసర సరుకులు వస్త్రాలు అందించవలసిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రత్యేకంగా తెలిపారు 9703105755, 9030068619, 7382868619, 8501005384, 9440883354.

# మార్చి 15 నాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సద్వినియోగపరచాలి..!
## అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమీక్ష..!

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 10 ;**
రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు అవుతున్న గ్రాంట్ నిధులను ఈ ఏడాది మార్చి 15 నాటికి సద్వినియోగపరచాలని నియోజకవర్గ స్థాయి అధికారులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. శనివారం వెల్దుర్తి లోని క్యాంపు కార్యాలయంలో 5 మండలాల పంచాయతీ రాజ్ శాఖ, ఎన్ఆర్జిఎస్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమీక్షించారు. ముఖ్యంగా జల్ జీవన్ మిషన్, ఎన్ఆర్జిఎస్, డిఎంఎఫ్టి శాఖల ద్వారా ఇప్పటికే మంజూరైన నిధులు, మంజూరుకాబోతున్న నిధులపై ఆరా తీశారు. జరుగుతున్న అభివృద్ధి, గుర్తించాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో దాదాపు నియోజకవర్గంలో రూ. 20 కోట్ల నిధులు అభివృద్ధి పనులకు కేటాయించగా.., రూ. 800 కోట్లతో జల్ జీవన మిషన్ పనులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభమైన సంగతి తెలిసిందే! ఈ సమావేశంలో ఐదు మండలాల ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# చిరుమామిళ్ల మధుబాబు తో చెలిమి చెదరనిది..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 10:**
వైసీపీ పేటిఎం బ్యాచ్ ఎంత విషప్రచారం చేసినా.., తనతో చిరుమామిళ్ల మధుబాబు తో ఉన్న చెలిమి చెదరనిదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తేల్చి చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయంగా తనను తట్టుకోలేకపోతున్న తరుణంలో నియోజకవర్గంలో చిరుమామిళ్ల యాక్టీవ్ అవ్వడం జీర్ణించుకోలేక బ్లూ మీడియా, బులుగు బ్యాచ్ తప్పుడు వదంతులను వండివారుస్తోందని క్లారిటీ ఇచ్చారు. రాజకీయంగా కష్టపడి, నష్టపోయిన వ్యక్తి చిరుమామిళ్ల మధుబాబు అని.., ఆయనకు పార్టీలో, ప్రభుత్వంలో మంచి స్థానం కల్పించాని గతంలోనే ఆయన సిఫార్సు లేఖను సీఎం చంద్రబాబుకు అందజేస్తానన్నారు. పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తించి ఆయనకు పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ పదవీని అందించిందని చెప్పారు. ఎవరు ఎంత కష్టపడినా టీడీపీ ఉన్నతి కోసమేనని, జెండా కోసం అందరూ పాటుపడాల్సిందేనని వివరించారు. ఇప్పటికైనా లేనిపోని దుష్ప్రచారాలు మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఈ ఏడాదిలో ప్రజలందరికీ త్రాగునీరు..!

## జల్ జీవన్ మిషన్ పనులు పరుగులు..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం , జనవరి 10:** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ పరిధిలో దాదాపు రూ.800 కోట్లతో నిర్మిస్తున్న జల్ జీవన్ మిషన్ వాటర్ గ్రిడ్ ద్వారా ప్రజలందరికీ రక్షిత త్రాగునీటిని అందించబోతున్నామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శనివారం వెల్దుర్తి మండల పరిధిలోని మండాది గ్రామం, బోదిలవీడు రోడ్డులో జల్ జీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్న తాగునీటి పైప్ లైన్ పనులకు ఆయన భూమి పూజ చేసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**

తాగునీటి ఎద్దడితో దశాబ్దాలు కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ ఇబ్బందుల పరిష్కారానికే శ్రీ పొట్టి శ్రీరాములు జల్ జీవన్ మిషన్ అని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే పెద్ద మొత్తంలో తాగునీటి పైపులు అందుబాటులోకి వచ్చాయని, భూమిలో వాటిని అమర్చే పనులు ఇప్పటికే మొదలుపెట్టామని ఆయన వివరించారు. ప్రజలకు త్రాగు, సాగు నీరు, మౌలిక వసతులు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎక్కడా రాజీపడడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, కూటమిపార్టీలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెయింట్ పాల్స్ పబ్లిక్ స్కూల్లో వైభవంగా 'సంక్రాంతి సంబరాలు'








**ఎనికేపాడు (విజయవాడ):**
**జనవరి 10 జనసముద్రం ప్రతినిధి సురేష్**

విజయవాడ ఎనికేపాడులోని సెయింట్ పాల్స్ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి పండుగ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన

ఈ సంబరాలలో విద్యార్థులు తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ పాల్, అనిలా వైస్ ప్రిన్సిపాల్ అనిల్ మాట్లాడుతూ..

నేటి తరం విద్యార్థులకు మన భారతీయ సంస్కృతి, పండుగల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




సాంస్కృతిక ప్రదర్శనలు: విద్యార్థులు హరిదాసు కీర్తనలు, సంక్రాంతి పాటలకు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

బహుమతుల ప్రదానం: వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

భోగిమంటలు &రంగవల్లులు:పాఠశాల ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా పండుగ వాతావరణాన్ని కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇకనైనా మా ఊరి రోడ్డు బాగు చేయరా :- ఓర్సు ముత్యాలు

**జనసముద్రం న్యూస్ జనవరి 10: డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని వావిల్ కోల్ పంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం నుండి బ్రాహ్మణపల్లి మీదుగా తండా కు వెళ్లే రోడ్డును వీలైనంత త్వరగా బీటీ రోడ్డుగా పూర్తిచేయాలని వడ్డెర గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు శనివారం ఒక ప్రకటనలో గ్రామ సర్పంచ్ పేర్వాల రజిత జంగారెడ్డి,సంబంధిత అధికారులను కోరారు. ఈ రోడ్ల గుండా వెళ్లే వాహనదారులు, ప్రజలు, రైతులు ప్రయాణం చేయాలంటే చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు.

కొన్నేళ్ళుగా కంకర,డస్ట్ పోసి అలాగే వదిలేసి బిటిచేయడం మర్చిపోయారని పేర్కొన్నారు.

రోడ్డుపై దుమ్ము కారణంగా ప్రజలు, వాహనదారులు ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారన్నారు.

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని బీటీ రోడ్డు వేసే విధంగా చూడాలని కోరారు.










# సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి.





**జనసముద్రం న్యూస్ ,జనవరి10**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

నల్లజర్ల కింగ్స్వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా హరిదాసుల కీర్తనలు, విద్యార్థినుల కోలాటాలు అలరించాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాజరయ్యారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే వేషధారణలతో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అలరించాయన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు చేరాలన్నదే ఈ కార్యక్రమాల ఉద్దేశమన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యుద్ధనపుడి బ్రహ్మరాజు, సొసైటీ అధ్యక్షులు రావూరి వెంకటరమణ, గ్రామ టిడిపి అధ్యక్షులు వేసిన దుర్గారావు ,కూటమి నాయకులు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గౌస్ నగర్ కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ

## ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్పంచ్ గీత శ్రీశైలం యాదవ్ అందజేత..



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణంలో రావి భద్ర రెడ్డి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా గౌస్ నగర్ గ్రామానికి చెందిన చెక్కులను గ్రామ సర్పంచ్ గీతా శ్రీశైలం యాదవ్ ఉప సర్పంచ్ మధు గారికి చెక్కు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వెంకటేష్ ఆంజనేయులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ



**జనసముద్రం న్యూస్ జనవరి 10: డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 లో భాగంగా శనివారం పోలీసులు స్థానిక జాతీయ రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు.

**ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ**

వాహనదారులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించి వాహనం నడపాలన్నారు.హెల్మెట్ లేనిదే బంకుల్లో పెట్రోల్ లభించదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బాలకృష్ణ,డిండి సర్పంచ్ రవి,బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వరరావు,శైలేష్, బాధమోని సాయి తదితరులు పాల్గొన్నారు.





# మాచర్ల వాణీ విద్యానికేతన్ స్కూల్ లో జరిగిన సంక్రాంతి సంబరాలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 10;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని వాణీ విద్యానికేతన్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ లో బాల, బాలికలు వారి ముగ్గులతో, కోలాటాలతో, డ్యాన్స్ లతో అలరించారు. ఈసంబరాల్లోస్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ మహేష్ చారిని పరామర్శించారు

## టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి జనవరి 10 (జనసముద్రం)**

ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మీడియా రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో హనుమకొండ లోని ఓజస్ హాస్పిటల్లో చికిత్స పొంది తన స్వగ్రామం ఎల్కతుర్తికి చేరుకున్న విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ సీనియర్ జర్నలిస్ట్, మీడియా రిపోర్టర్ కందుకూరి మహేష్ చారిని ఆరోగ్య పరిస్థితిని అడిగి పరామర్శించారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ మహేష్ చారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయనకు ధైర్యం నింపి అధైర్య పడద్దని మేమందరం ఉన్నామని ముక్తకంఠముతో హామీ ఇచ్చారు. అలాగే ఆయన పూర్తిగా త్వరగా కోలుకుని మళ్లీ జర్నలిజం రంగంలో క్రియాశీలకంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హింగే రవీందర్, కందుకూరి రాజన్న, నల్ల రాజిరెడ్డి, శ్రీరామోజు సతీష్ చారి, సదానిరంజన్ సిద్ధాంతి, అంబాల ప్రవీణ్, భాషబోయిన కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram